
SUNRISE EDUCATIONAL HUB
FIRST TIME IN ADILABAD HISTORY
SUNRISE SPECIAL FEATURES

www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి: 1 సంచిక: 272 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శని వారం 26-04- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00

## నేడు భూభారతి పై అవగాహన సదస్సు

**జననినాదం,తిర్యాణి 25:** తిర్యాని మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత (బాలుర) పాఠశాలలో శనివారం ఉదయం 9 గంటలకు భూభారతి పై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సూర్య ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డేవిడ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో అవగాహన సదస్సులో పాల్గనవలసిందిగా ఆయన కోరారు.



మే రాకుండానే..

# మండుతున్న సూరీడు

2వ పేజీలో...

### నిప్పుల కొలిమిలా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

జననినాదం,అదిలాబాద్, ఏప్రిల్ 25,: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరిగిపోయింది. నిప్పుల కొలిమిలా మారిపోయింది. గరిష్టంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జిల్లాలో ఉదయం నుంచే భానుడు.. భగభగలా మండిపోతున్నాడు. దీంతో జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి.




హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన

# సమ్మిట్ 2025

- హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు సదస్సు
- వంద దేశాల నుంచి ప్రతినిధులు రాక
- సమిట్ లో పాల్గొంటున్న 450 మంది ప్రముఖులు
- పెట్టుబడి అవకాశాలను వివరించనున్న రేవంత్
- సమ్మిట్ కు రానున్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

2వ పేజీలో...





రైస్ మిల్లులో విషపూరిత

# వాయువు పీల్చి అయిదుగురు మృతి

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో ఘోరం జరిగింది. ఓ రైస్ మిల్లులో విషపూరిత వాయువు పీల్చిన అయిదుగురు మృతి చెందారు. బహరూచ్ జిల్లాలోని రాజ్‌ఘరియా రైస్ మిల్లులో ఇవాళ ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. అయితే ఆ సమయంలో అక్కడ దట్టమైన వాయువు రిలీజైంది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దర్గా పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. యూపీ ఫైర్ ఆఫీసర్ విశాల్ గోండ్ మాట్లాడుతూ.. రాజ్‌ఘరియా ఫుడ్స్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు తమకు ఇన్ఫర్మేషన్ వచ్చిందని, రెండు ఫైర్ టెండర్లను అక్కడకు పంపించామని, డ్రయర్ నుంచి స్మోక్ వస్తున్నట్లు గుర్తించామని, ఎందు కు పొగ వస్తుందో తెలుసుకునేందుకు 8 మంది పైకి ఎక్కారని, ఆ పొగ వల్ల వాళ్లు స్పృహ కోల్పోయారని, అగ్ని మాపక సిబ్బంది వాళ్లను బయటకు తీసుకువచ్చిందని, స్పృహ కోల్పోయిన వారిని ఆస్పత్రికి తరలించారని, దాంట్లో అయిదుగురు మృతిచెందారని, ముగ్గురికి ట్రీట్మెంట్ జరుగుతున్నట్లు తెలిపారు.



సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

# సుప్రీంకోర్టు సీరియస్

2వ పేజీలో...

న్యూఢిల్లీ : వినాయక్ దామోదర్ సావార్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఆయన చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు ఆదేశాలు జారీ చేసింది. మరోసారి రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలే చేస్తే.. ఆయన పై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు పేర్కొంది. అయితే గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఈ కేసులో సమన్లు జారీ చేసింది.



బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల

# పక్షమే

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

2వ పేజీలో...



2వ పేజీలో...

# భారత్, పాకిస్తాన్‌లు సంయమనం పాటించాలి



సన్న ధాన్యానికి..

# డిమాండ్

## సేకరణకు భారీగా ఏర్పాట్లు

2వ పేజీలో...

నిజామాబాద్, : ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాం డ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. ప్రధానంగా సన్న ధాన్యానికి డిమాండ్ ఏటేటా పెరుగుతోం ది. దీనికోసం వ్యాపారులుకూడా కొనుగోలుకు సిద్దంగా ఉన్నారు. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. రైతులు నష్ట పోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల మంత్రి ఉత్తమ్ కూడా కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు.

సవతి తల్లికి ఫ్యామిలీ పెన్షన్

# ఇవ్వరా..?



## ఐఏఎఫ్ రూల్స్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సవతి తల్లికి ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలా వద్దా అన్న అంశాన్ని తేల్చనున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. భారతీయ వైమానిక దళంలో ఫ్యామిలీ పెన్షన్ రూల్స్ ఎలా ఉన్నాయో తెలుసుకోనున్నట్లు కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సూర్య కాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఇవాళ వాదనలు విన్నది. ఓ సవతి తల్లి ఆరేళ్ల చిన్నారిని పెంచి పెద్ద చేసింది, అయితే వైమానిక దళంలో ఉద్యోగం సంపాదించిన ఆ వ్యక్తి మరణించాడు. కానీ సవతి తల్లి కావడం వల్ల ఆమెకు ఫ్యామిలీ పెన్షన్ ఇచ్చేందుకు ఐఏఎఫ్ నిరాకరించింది. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించింది. ఆ కేసు వాదనల సమయంలో కోర్టు కొన్ని ప్రశ్నలు వేసింది. తల్లి అనే పదానికి విశాలమైన అర్థం ఉన్నదని, నేటి రోజుల్లో ప్రపంచం చుట్టూ ఎంతో జరుగుతోందని, కన్నతల్లి ఒక్కరే పిల్లల్ని పెంచడం లేదని కోర్టు అభిప్రాయ పడింది. కన్న తల్లి చనిపోయినప్పుడు, సవతి తల్లి పెంచిందని, అలాంటప్పుడు ఆమె తల్లి కాదా అని జస్టిస్ సూర్య కాంత్ అడిగారు. ఈ కేసులో విచారణను ఆగస్టు 7వ తేదీకి వాయిదా వేశారు. జయశ్రీ అనే మహిళ 2021లో ఆర్మ్డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్‌లో కేసు దాఖలు చేసింది. పెంచిన కొడుకు చనిపోవడంతో ఆమె ఫ్యామిలీ పెన్షన్ కోసం ఎదురుచూసింది. కానీ ఐఏఎఫ్ తన రూల్స్ ప్రకారం ఆ తల్లికి పెన్షన్ ఇవ్వలేకపోయింది. దీన్ని ఆమె కోర్టులో సవాల్ చేసింది.

# తిరుపతి స్టేషన్ రూ.850 కోట్లతో అభివృద్ధి పనులు



తిరుపతి, ఏప్రిల్ 25, : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే స్టేషన్‌లు కొత్త అందాలను అద్దుకుంటున్నాయి.. అమరావతికి కీలకంగా ఉన్న రైల్వే స్టేషన్‌లకు మహర్దశ వస్తోంది. అమరావతి సమీపంలోని మంగళగిరి రైల్వే స్టేషన్‌తో పాటుగా విజయవాడ రైల్వే స్టేషన్ కేంద్రం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూపురేఖలు మారబోతున్నాయి.. అత్యాధునిక సదుపాయాలతో స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ త్వరలో విమానాశ్రయంలా మారనుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.850 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నారు. రైల్వే బోర్డు దీనికి సంబంధించిన డీపీఆర్‌ను ఆమోదించాల్సి ఉంది.. ఆమోదం రాగానే పనులు మొదలవుతాయి. విజయవాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.విజయవాడ రైల్వే స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కీలకమైనది.. ఇక్కడ ప్రతిరోజు లక్ష మంది ప్రయాణికులు, అదే పండుగలు, సెలవు రోజుల్లో ఈ సంఖ్య రెండు లక్షల వరకు ఉంటుంది. మొత్తం 10 ప్లాట్‌ఫాంలు ఉన్నాయి.. ప్రతిరోజు 250కి పైగా ప్రయాణికుల రైళ్లు, 80 గూడ్స్ రైళ్లు విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. విజయవాడ రైల్వే స్టేషన్‌కు ఐదు ప్రవేశ ద్వారాలతో అరుదైన గుర్తింపు పొందింది. ప్రతి ఏటా ఏకంగా రూ.500 కోట్ల ఆదాయం వస్తుండటంతో గతేడాది బెజవాడ రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జీ 01 హోదా కూడా పొందిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం స్టేషన్లో ఉన్న ప్రవేశ ద్వారాలు చిన్నగా ఉన్నాయి.. వాటిని వెడల్పు చేయనున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ఎక్కువ స్థలం కేటాయిస్తారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్‌లు, భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. స్టేషన్ మొత్తం కొత్తగా కనిపించేలా మార్పులు చేస్తారు. లైటింగ్, ఎస్కలేటర్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను విశాలంగా నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అలాగే ప్రయాణికుల కోసం మంచి విశ్రాంతి గదులు, ఏసీ, నాన్ ఏసీ గదులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. రిజర్వేషన్ కేంద్రాలు, వెయిటింగ్ హాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర షాపులు కూడా ఉంటాయి.విజయవాడ రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు పెంచుతున్నా ప్రయాణికుల రద్దీకి సరిపోవడం లేదు. విశ్రాంతి గదులు, ప్లాట్‌ఫాంలు, లిఫ్టులు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నాయి. ఈ మేరకు అమరావతి రాజధాని కావడం వల్ల రాబోయే ఐదేళ్లలో విజయవాడ స్టేషన్‌కు రద్దీ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించారు.డీపీఆర్‌కు వీలైనంత త్వరగా కేంద్రం ఆమోద ముద్ర వేసేలా రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు ప్రయత్నిస్తే అభివృద్ధి పనులు మొదలవుతాయంటున్నారు. అంతేకాదు అమృత్ పథకం కింద కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని రాయనపాడు, గుణదల, గుడివాడ, మచిలీపట్నం రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. గుణదల పనులు దాదాపు పూర్తికాగా.. రాయనపాడు పనులు కూడా త్వరలో పూర్తవుతాయని చెబుతున్నారు అధికారులు.

# హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2025

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్: పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ - 2025 నేడు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. నగరంలోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), నోవాటెల్‌లో రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ జరగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం లభించింది.కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సాంప్రదాయబద్ధమైన బోనాలు, డప్పు చప్పుళ్లతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను తెలియజేసే ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ సందర్శకులకు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించనుంది. ఈ అత్యంత ముఖ్యమైన సమ్మిట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొననున్నారు. అంతేకాకుండా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)కి చెందిన అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ వంటి ప్రముఖులు కూడా ఈ సదస్సులో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో న్యాయం, శాంతిని నెలకొల్పడం, అహింసా మార్గాన్ని ప్రోత్సహించడం ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశాలు. రానున్న రెండు రోజుల్లో వివిధ దేశాల ప్రతినిధులు పెట్టుబడుల అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు, శాంతి స్థాపన వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరపనున్నారు. ఈ సమ్మిట్ ప్రపంచ వేదికపై భారతదేశ ప్రాముఖ్యతను మరింతగా చాటిచెబుతుందని భావిస్తున్నారు.

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు

## చంద్రబాబు సర్కార్‌పై మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు



అమరావతి,ఏప్రిల్25 : కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబాయ్ చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబాయ్ పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు-గా లక్ష కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు-గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు-న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు-న్నారు అని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు- వేయించుకుని విూ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్‌లో తిరుగుతున్నారు.. డిప్యూటీ- సీఎం విమానాలు, హెలిక్రాప్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు- అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పా-టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు- చేసిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు-.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు- డీబీటీ-ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి ఏం చేశారు అని ప్రశ్నించారు. ఇక, చంద్రబాబు వాళ్ల అబ్బాయి లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు.. హామీలు అడిగితే భయం వేస్తుంది అని చెబుతారు.. ఇప్పుడేమో చెవిలో చెప్పాలి అంటున్నారు.. రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేయటం కోసం జీవో కూడా విడుదల చేస్తున్నారని పేర్నినాని పేర్కొన్నారు.

# సన్న ధాన్యానికి డిమాండ్

మొదటిపేజీ తరువాయి...

జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గు చూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి కూడా ధాన్యం దిగుబడులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు జిల్లాలో పసుపుకు డిమాండ్ పెరిగింది. ధరలు కూడా పెరగడంతో పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్, పాకిస్థాన్‌లు సంయమనం పాటించాలి

మొదటిపేజీ తరువాయి...

ఐరాస :భారత్, పాకిస్థాన్‌లు సంయమనం పాటించాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కోరినట్లు ఆయన ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. పహల్గాం ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ గురువారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పౌరులపై దాడులు ఆమోదయోగ్యం కాదని అన్నారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతలమధ్య భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలతో గుటెరస్ చర్చించారా అన్న ప్రశ్నకు డుజారిక్ సమాధానమిచ్చారు. భారత్, పాకిస్థాన్‌లతో ప్రత్యక్షంగా మాట్లాడలేదని, కానీ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని చెప్పగలనని అన్నారు. భారత్, పాక్ ప్రభుత్వాలు సంయమనం పాటించాలని, ఇరుదేశాల మధ్య పరిస్థితి మెరుగయ్యేం దుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గుటెరస్ కోరారని అన్నారు. సమస్యలను అర్థవంతమైన, పరస్పర చర్యలద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తాము కోరుకుంటున్నామని అన్నారు.

# మే రాకుండానే మండుతున్న సూరీడు



గత వారం రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మూడు రోజులుగా అన్ని మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అధికారులు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పెళ్లిళ్లు, శుభకార్యాలకు వెళ్లేందుకు కూడా జనాలు జంకుతున్నారు. దాహం తీర్చుకునేందుకు చల్లని శీతల పానీయాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత మంది వడదెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ లోని పలు ప్రాంతాలో ఐదు మంది వడ దెబ్బతో మృతి చెందినట్లు తెలిసింది.ఉక్కపోత నుంచి ఉ

మొదటిపేజీ తరువాయి...

పశమనం పొందేందుకు కూలర్లు, ఏసీలను విపరీతంగా వాడుతున్నారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తల ను పాటిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇంట్లోంచి బయటకు రావడం లేదు.ఏప్రిల్ నెలలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఉంది. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రానున్న మే మాసంలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళనలో జనాలు ఉన్నారు. రోహిణి కార్తె నాటికి పరిస్థితి మరింత మారిపోయే అవకాశం ఉంది.ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి?.: వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. తలనొప్పి, వికారం, కళ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరిస్తున్నారు.ప్రతీరోజూ 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, శీతల పానీయాలకు బదులు మజ్జిగ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ఉత్తమమని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో ప్రయాణం చేయకూడదని సూచిస్తున్నారు.

# కాంగ్రెస్‌ను, మోడీని ప్రశ్నిస్తూనే ఉంటాం



### హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం
### ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,: వరంగల్ రజతోత్సవ సభో కాంగ్రెస్, బిజెపిల హామీల ను వారి మోసాలను నిలదీస్తామని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్‌ను,మోడీని ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రశాంతరెడ్డి అన్నారు. కెసిఆర్ పాలన, మోడీ పాలనపై ప్రజల్లో చర్చ జరగాలన్నదే తమ లక్ష్యమని వేముల అన్నారు. వ్యవసాయానికి కెసిఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిం చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు అందించలేక పోతున్నదని ఆయ న అన్నారు. కేంద్రంలోని బిజెపి గ్యాస్ రాయితీ తగ్గించి.. ఎరువులు, యూరియా ధరలు పెంచిందన్నారు. భాజపా సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలన్నారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రమూ బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో భ్రమపెట్టడం అలవాటు చేసుకున్నారని అన్నారు. రైతురాజ్యం రావాలని, దీనికోసం అందరూ కలిసిరావాలని కెసిఆర్ ఇచ్చిన పిలుపుతో ఇప్పుడు మల్లీ చర్చ మొదలయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. తెలంగాణలో రైతులకు ఇప్పుడు కష్టం వచ్చి పడిందని అన్నారు. గతంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల కారణంగా నీటి తీరువా లేదు. విద్యుత్తు చార్జీలు లేవు. ధాన్యం కూడా ప్రభుత్వమే కొన్నది. ఆనాడు రైతులు కెసిఆర్‌ను ఎంతగా ఆదరించారో చూస్తే తెలిసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్‌పై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేం దుకు యత్నిస్తున్న తీరును నిలదీయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆశలు రేకెత్తించేలా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్..ఏడాదిన్నర దాటుతున్నా వాటి విషయంలో ఎక్కడ వేసిన అక్కడే గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. ఎన్నిసార్లు అబద్ధాలు చెప్పుకుంటూ రైతులను ఆగం చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏ ఒక్క హామీని సరిగ్గా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ సైనికుల్లా పనిచేయాలని వేముల సూచించారు. పసుపుబోర్డు, మద్దతు ధర ఇప్పిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పకపోతే ఇంకా ఆగం చేస్తారని అన్నారు. వరంగల్ సభతో ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని అన్నారు.

# బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే

సిద్దిపేట: తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు.సిద్దిపేట పట్టణం రంగాధంపల్లి అమరవీరుల స్థూపం వద్ద చలో వరంగల్ సభకు వెళ్లే విద్యార్థి, యువత పాదయాత్రను హరీష్‌రావు నేడు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. వెయ్యి మంది విద్యార్థి, యువతతో కలిసి హరీశ్ రావు పాదయాత్ర మొదలుపెట్టారు. జోహార్ తెలంగాణ అమరవీరులకు అని నినాదాలు చేశారు. ఈ రోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరినటువంటి విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి సంక్షేమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్రలో ప్రజలతోనే ఉన్నామని చెప్పారు. 25 ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా కదం కదం తొక్కుతూ వరంగల్లు సభకు యువత పాదయాత్ర ప్రారంభించిందని అన్నారు. పురిటిగడ్డ సిద్దిపేటలో 25 మీటర్ల గులాబీ జెండా ప్రదర్శన చేశామని తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ ప్రజల విజయోత్సవమని అభివర్ణించారు. కాంగ్రెస్ 420 దుర్మార్గపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. నాడు లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి రామదండు కదిలిందని చెప్పారు. నేడు మన రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని అన్నారు. రేవంత్ పాలనను అంతమొందించడానికి ఈ పాదయాత్ర తమకు విజయయాత్రగా మారనుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన ప్రజాకంటక పాలనగా మారిందని విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్‌రావు ఆరోపణలు చేశారు.

తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావభావ సంబంధం: %44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది 27వ తేదీన వరంగల్‌లో జరుగబోయే పార్టీ రజతోత్సవ సభ కోసం స్వచ్ఛందంగా తరలివచ్చినందుకు హరీశ్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు అవినావభావ సంబంధం ఉందని ఉద్ఘాటించారు. ఆనాటి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకైనా, 2001లో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన సందర్భమైన సిద్దిపేటకు పేగు బంధం ఉందని గుర్తుచేశారు. మూడు రోజులపాటు 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గులాబీ దండు రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి కదిలిందని అన్నారు.

## సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు.. సుప్రీంకోర్టు సీరియస్

మొదటిపేజీ తరువాయి...

ఆ సమన్లపై సుప్రీం స్టే ఇచ్చింది. సమన్లపై స్టే ఇస్తూ కోర్టు కొన్ని కీలక అభిప్రాయాలు వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీ నానమ్మ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.. సావార్కర్‌ను పొగుడుతూ లేఖ రాసినట్లు కోర్టు గుర్తు చేసింది. యువర్ ఫెయిత్‌ఫుల్ సర్వెంట్ అన్న పదాన్ని మహాత్మా గాంధీ వాడారని, ఫ్రీడం ఫైటర్‌ను నానమ్మ మెచ్చుకున్న సంగతి ఆయనకు తెలుసా అని కోర్టు ప్రశ్న వేసింది. ఫ్రీడం ఫైటర్ల గురించి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీం రాహుల్‌కి వార్నింగ్ ఇచ్చింది. చరిత్ర తెలియకుండా, ఖగోళ పరిస్థితులు తెలియకుండా.. ఫ్రీడం ఫైటర్లపై వ్యాఖ్యలు చేయడం సరికాదు అని కోర్టు పేర్కొన్నది. రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : ఉపేందర్ గౌడ్

కోదాడ, ఏప్రిల్ 25 : ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారంకోదాడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని విమర్శించారు. ఉద్యమ నేత కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేయాలని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలతో రైతును రాజును చేసిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వేలాదిమంది సభను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## భూభారతి చట్టం ద్వారా రైతు భూసమస్యల పరిష్కారం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది25:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దాన దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, చిత్త ద్వారా భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి లో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్ బి లో వేల ఎకరాల భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశపెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భూభారతి చట్టంలో ప్రతి సర్వే నెంబర్ కు భూదార్ కార్డులు జారీ చేస్తారని, అప్పీలు వ్యవస్థ, వారసులకు నోటీసుల జారీ, పట్టా మార్పిడి జరిగే ప్రతి కమతంకు మండల సర్వేయర్ల నక్ష జతపరచడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణచంద్రరావు బాధ్యతల స్వీకరణ



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి25:** జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి.పూర్ణచంద్రరావు శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## మినీ జాబ్మేళాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి25:** ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్మేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన్ కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రై.లి., శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రై.లి., మణప్పురం హౌమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి25:** విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం-2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్‌ని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల





వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన ఆదివాసీ నాయకులు



జననినాదం,కెరమెరి,సిర్పూర్(యు)25: ఇటీవల బదిలీపై వచ్చి నూతన కెరమెరి ఎస్సై గా బాధ్యతలు స్వికరించిన ఎన్. మధుకర్ ను ఆదివాసీ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి అభినందించారు. రాయ్ సెంటర్ వ్యవస్థను గౌరవిస్తూ ఆదివాసీల సివిల్ ఫిర్యాదులను రాయ్ సెంటర్ పరిధిలో మొదట పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, రాయ్ సెంటర్ సర్మేడీలు ఆత్రం భోజ్జిరావు, రాయిసిడం జంగు, రాయ్ సెంటర్ నాయకులు సిడం జగన్నాథ్ రావు, మడవి రఘునాథ్, మడవి తుకారాం తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ

**జననినాదం,జైనూర్,ఏప్రిల్ 25:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జైనూర్, ఉషగం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు ఉద్యోగులు ఆయా ఆసుపత్రి పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. మలేరియా నివారించాలని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయా ఆసుపత్రుల వైద్య అధికారులు డాక్టర్ ఉదయ్ కిరణ్, మురళీకృష్ణ, అశోక్, రాజు, మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి గణేష్ జాదవ్, హెచ్ ఈ ఓ లు ఆడే దిలీప్,రమేష్, పి హెచ్ ఎన్ ప్రసన్న, సూపర్వైజర్ ఉమారాణి ,మనోరమ, రమ్య, ఫార్మసిస్ట్ మంగల్,ఎల్ టి సౌందర్య, హెల్త్ అసిస్టెంట్లు పేందూర్ భరత్, జంగు, వైద్య ఉద్యోగులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మలేరియా దినోత్సవం వైద్య సిబ్బంది ర్యాలీ



**జననినాదం,కెరమెరి,సిర్పూర్(యు)25:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి బారిన పడకుండా చేసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెల్త్ అసిస్టెంట్ సోము మాట్లాడారు. దోమ కాటు బారిన పడకుండా ఎల్లవేళలా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలన్నారు. చెత్తాచెదారాన్ని ఇంటి పరిసరాల్లో పడేయకూడదని పేర్కొన్నారు. పిచ్చి మొక్కలు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. నీటి తొట్టెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న డ్రైనేజీ కాలువల్లో కిరోసిన్ వేసి దోమల నివారణ కృషి చేయాలని అన్నారు. ఈ ర్యాలీలో హెల్త్, ఎం ఎల్ హెచ్ పి శ్యాం రావు, సిబ్బంది శంకర్,, వసంత్ రావు, శోభ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది25:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని అడదస్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తుందని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం



త్రాగునీటి వనరుల లభ్యతను పరిశీలించారు. వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉన్న త్రాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాలలో అవసరమైనతే కొత్త బోరు బావులు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నీటి సరఫరా శాఖ ఇంజనీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యు పి ఎస్ సి లో 949 ర్యాంకు సాధించిన జిల్లావాసి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది25:** జిల్లాలోని కౌటాల మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన రాంటెంకి సుధాకర్ యు పి ఎస్ సి లో 949వ ర్యాంకు సాధించడం గర్వ కారణమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గల సూర్యచంద్ర మండల సమాఖ్య భవనంలో ఇటీవల యు పి ఎస్ సి విడుదల చేసిన ఫలితాలలో 949 ర్యాంకు సాధించిన సుధాకర్ తల్లిదండ్రులు రాంటెంకి లలిత - సోమయ్య లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామం బాదంపల్లి నుండి రాంటెంకి సుధాకర్ యు పి ఎస్ సి పరీక్షలో 949 ర్యాంకు సాధించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.



తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ తమ కుమారుడిని ఈ స్థాయికి తీసుకురావడం పలువురికి ఆదర్శమని, సుధాకర్ ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా యువత అన్ని రంగాలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, మండల సమస్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

**పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య.**

కమాన్ పూర్ ఏప్రిల్ 25. కమాన్ పూర్ మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి అని పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలు చే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూసే బాధ్యత ప్రతి కార్యదర్శి పై ఉందని అన్నారు. త్రాగునీటి ఎద్దటి ఉన్నచోట దానికి ప్రత్యామ్నాయంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వేసవిలో మిషన్ భగీరథ నీరు తక్కువగా రావడం జరుగుతుందని దాన్ని వృధా చేయకుండా వాడుకునేలా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ పగిలినచో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి త్రాగునీరు అందించాలని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి కార్యదర్శి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శుల



పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ ఎంపీడీవో గంగాల లలిత ఎంపీ ఓ కాటం భాస్కర్, గ్రామ కార్యదర్శులు రాజ్ కుమార్, బచ్చల ప్రసాద్, అంబటి శంకర్, రామ్మోహన్, జంజర్ల అమల , ప్రవళిక, సాయి శ్రీ, ముల్కూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతాయి



కళ్లద్దాలు అంటే చూపుని మెరుగుపరచడం.. కంటి రక్షణకి మాత్రమే కాదు.. అందాన్ని పెంచుతాయి. ఈ కండ్లజోడు అంతకుమించి. స్మార్ట్ దునియాలో రూపుదిద్దుకున్న ఈ డిజిటల్ గాగుల్స్ ప్రపంచాన్ని మీ కండ్ల ముందుంచుతాయి. మెటా కంపెనీ, రే-బాన్ కలిసి తీసుకొచ్చిన స్మార్ట్ గాగుల్స్ మనదేశంలో ఎంట్రీకి సిద్ధంగా ఉన్నాయి. వీటిని ధరించి 'హే మెటా' అంటే చాలు.. మీ గాగుల్స్ మీకు అసిస్టెంట్‌లా పనిచేస్తాయి. చెబితే ఫొటోలు క్లిక్ మనిపిస్తాయి. ప్రకృతి అందాలు మీరు వీక్షిస్తూనే, కోరినన్ని ఫొటోలు క్యాప్చర్ చేయొచ్చు. అంటే.. మీరు ఆ మూమెంట్‌ను ఎంజాయ్ చేస్తూ ఫొటో తీసేయొచ్చన్నమాట. వీడియో రికార్డ్ కూడా చేసిపెడతాయి. బోర్‌గా ఫీలైనప్పుడు మీ ఫేవరెట్ సాంగ్ ప్లే చేయమంటే తక్షణం వినిపిస్తాయి. అంతేకాదు, ఈ కండ్లజోడు ట్రాన్స్‌లేటర్‌గానూ మారిపోతాయి. రియల్ టైమ్‌లోనే పలు భాషలను మీరు కోరుకున్న భాషలోకి తర్జుమా చేసి వినిపిస్తాయి. ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌ని త్వరలోనే భారత్‌లో లాంచ్ చేయనున్నారు. వీటిని ధరించి బయటికి వెళ్తే.. టెక్ లవర్‌గానే కాదు, ట్రెండ్‌స్టైల్ ఐకాన్‌గానూ హైలైట్ అవుతారు.

## కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

### ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

శ్రీనగర్, : పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

## కొడిమ్యాల లో స్వచ్ఛంద బంద్



కొడిమ్యాల, ఏప్రిల్ 25: కాశ్మీర్ పహేల్ గాంలో ఉగ్ర మూకలు చేసిన దాడికి నిరసనగా హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛంద బంద్ నిర్వహించారు. ఈ బంద్‌లో అంగడి బజారు నుండి బస్టాండ్ వరకు నినాదా లు ఇస్తూ బంద్ చేపించారు. కొడిమ్యాల ఎస్ఐశాంతి భద్రతలు పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజ్ కుమార్, నాంపల్లి రాజేశం, చిలువేరి నారాయణ గౌడ్ పులి వెంకటేష్ గౌడ్, కొత్తూరు స్వామి, కరుణాచారి,,బింగి మనోజ్, భూమేష్, అంకం జనార్ధన్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డీ, హన్మాండ్లు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో మాధవరెడ్డి అరెస్ట్

మదనపల్లె: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో అన్నమయ్య జిల్లా మదనపల్లె రెడ్డీస్ కాలనీకి చెందిన వైసిపి నేత, రైస్ మిల్ మాధవ రెడ్డిని గురువారం రాత్రి తిరుపతి సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. సిఐడి డిఎస్పి కొండయ్య నాయుడు కథనం మేరకు.. గత ఏడాది జూలైలో జరిగిన ఫైళ్ళ దగ్ధం కేసులో ఏ టు ముద్దాయిగా ఉన్న మాధవరెడ్డి కండిషన్ బెయిలుపై బయట తిరుగుతూ ఉన్నాడు. ఈ కేసులో ఇప్పటికే సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజ్ ను సీఐడి అధికారులు మూడు నెలల క్రితం అరెస్టు చేయగా ఈ రోజు మాధవరెడ్డిని సిఐడి అధికారులు అరెస్టు చేసినట్లు తెలిపారు..

## జయంతి వేడుకలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**జననినాదం,జైనూర్,ఏప్రిల్ 25:** జైనూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాంబ్లే బాబాసాహెబ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు శుక్రవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీని తన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాబాసాహెబ్ నాయకులు తెలిపారు. ఈనెల 29న జైనూర్ లోని మార్కెట్ యార్డులో నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు తప్పక హాజరుకావాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కొవ లక్ష్మి కి ఆహ్వాన పత్రం అందించి నట్లు అధ్యక్షులు బాబాసాహెబ్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా జయంతి వేడుకలకు హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆ సంఘం అధ్యక్షులు కాంబ్లే బాబాసాహెబ్ తెలిపారు. ఎమ్మెల్యే కలిసిన వారిలోఆ సంఘం



నాయకులు కాంబ్లే అన్నారావు, ఫోన్ కాంబ్లే సిద్ధు, భూతలే కిరణ్, తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు.

## నేరాల నిర్మూలన కోసమే కార్డన్ సెర్చ్

### జైనూర్ సిఐ రమేష్

**జననినాదం,సిర్పూర్ (యు) ఏప్రిల్ 25:** నేరాల నిర్మూలన కోసమే కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జైనూర్ సిఐ రమేష్ అన్నారు. శుక్రవారంకొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఆదేశాలమేరకుసిర్పూర్-(యు), మండలంలో సేవదాస్ నగర్ గ్రామంలో శుక్రవారం సిఐ, సిర్పూర్ (యు) ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జైనూర్ సిఐ రమేష్ మాట్లాడుతూ నేరాల నివారణలో భాగంగా, ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు నేరాల అదుపునకు సహకరించాలని ఆయన కోరారు. సైబర్ నేరగాల మోసాల గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాహనాల పత్రాలు కలిగి ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని సిఐ రమేష్ కోరారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ అనేది నేరాల నియంత్రణలో ముఖ్యమైన భాగంగా ఉండి, క్రిమినల్ కార్యకలాపాలను గుర్తించడంలో వాటిని అణిచివేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని,ఈ ఆపరేషన్ ద్వార అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, అక్రమ వాహనాలు, మత్తు పదార్థాల స్వాధీనం, నేరచరిత్ర ఉన్నవారిపై నిఘా పెట్టడం ద్వారా ప్రజల భద్రతకు అనుకూలమైనవాతావరణాన్ని నెలకొల్పే అవకాశం ఉంటుందని . ప్రతి గ్రామం, పట్టణం నేరముక్తంగా ఉండే లక్ష్యంతో పోలీస్ శాఖ నిరంతరం కార్డన్ సెర్చ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉందని,ఇంటింటి తనిఖీలు జరిపి సరైన ధ్రువపత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోస్వాధీనంచేసుకున్నామని, అలాగే



08 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నా మని సీఐ తెలిపారు. గుడుంబా తయారు చేసి అమ్మిన నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలునిర్వహించినేరాలనియంత్రణకు కృషి చేస్తామని సీఐ రమేష్ తెలిపారు. యువత చెడుఅలవాట్లకుబానిసకాకూడదని, పోలీసులు అన్నివిధాలుగాప్రజలకుసహాయపడతారని పేర్కొన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులుగ్రామంలోకనిపించినట్లయితే,స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు అతి తక్కువ సమయంలోస్పందించగలుగుతారని తెలిపారు. కార్డన్ సెర్చ్ అనంతరం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో జైనూర్, సిర్పూర్ (యు )ఎస్సైలు రామకృష్ణ ,రవి కుమార్, ఎఆర్ ఎస్సైలు, పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖ ద్వారా బీమా చేయించుకోవాలి




**జననినాదం,జైనూర్,ఏప్రిల్ 25:** ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖ ద్వారా బీమా ఇతర పాలసీలు చేయించుకోవాలని బీమా వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని పోస్టల్ శాఖ ఆదిలాబాద్ మేనేజర్ అన్నారు. శుక్రవారం జైనూర్ మండలంలోని పాట్నాపూర్ లో ఐబిపిఎం మేనేజర్ ఇండియన్ పోస్ట్ ల్ శాఖ అధికారులు ప్రమాద బీమా పాలసీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదిలాబాద్ పోస్టల్ శాఖ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండియన్ పోస్ట్ పాలసీ చేసుకోవాలన్నారు. అలాగే చైల్డ్ ఆదార్, ఆధర్ లో మొబైల్ నెంబర్ అప్డేట్ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో సుకన్య యోజనలాంటి పథకాలు ప్రజలు ప్రతి ఒక్కరు ఇండియన్ పోస్ట్ ద్వారా తీసుకోవాలని,ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినచో పాలసీ తీసుకుంటే కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని తపాల శాఖ ద్వారా అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మేనేజర్ సి రాజేష్ పట్నాపూర్ పోస్ట్మాన్ ముండే అశ్విన్, గూడ మామడ పోస్ట్మాన్ లక్ష్మణ్ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు భూభారతి పై అవగాహన సదస్సు

**జననినాదం,తిర్యాణి 25:** తిర్యాని మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత (బాలుర) పాఠశాలలో శనివారం ఉదయం 9 గంటలకు భూభారతి పై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సూర్య ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డేవిడ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో అవగాహన సదస్సులో పాల్గనవలసిందిగా ఆయన కోరారు.

# ఆపరేషన్ కర్రెగుట్ట...



ఖమ్మం, ఏప్రిల్ 25, :కర్రెగుట్ట చుట్టూ యుద్ధవాతావరణం నెలకొంది. ఆపరేషన్ కగార్ పేరుతో 20 వేల మంది భద్రతా బలగాలు తెలంగాణ?ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టను చుట్టుముట్టాయి. అదే సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా ఆపరేషన్ కూడా నడుస్తోంది. మూడు రోజులుగా ఈ ఆపరేషన్ నడుస్తోంది. కర్రె గుట్టపై దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సీఆర్పీఎఫ్ అనుమానిస్తోంది. కర్రెగుట్టపై ది మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటి వరకు దండకారణ్యంలోని అబూజ్ మడ్ ప్రాంతాన్ని దాదాపుగా స్వాధీనం చేసుకున్నాయి కేంద్రబలగాలు. అబూజ్ మడ్ కు ఆనుకొని కర్రెగుట్ట మొదలవుతుంది. కర్రెగుట్టకు సంబంధించి.. బీజాపూర్ జిల్లాలోని ఊసూరు బ్లాక్, ఆవు పల్లి, పూజారి కాంకేడ్ ప్రాంతాలు ఛత్తీస్ గఢ్?లో ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలకు విస్తరించి ఉన్నాయి. కర్రె గుట్టలపై తెలంగాణలో పాముదూరు, తడపల, జెల్ల, డోలి, చెలిమల, బండారు పల్లి, ముకునూరు గ్రామాలుండేవి. ఈ గ్రామాలను గతంలోనే ఖాళీ చేయించి వారికి వేరే ప్రాంతాల్లో పునరావాసం కల్పించారు. అయితే పెనుగోలు గ్రామస్తులు మాత్రం అక్కడే ఉన్నారు. ఆబూజ్ మడ్ పై కేంద్ర బలగాలు ఆపరేషన్ మొదలు పెట్టగానే మావోయిస్టులు సమీపంలోనే ఉన్న కర్రెగుట్టకు మారినట్టు తెలెస్తోంది. ఇక్కడ డెన్ లు ఏర్పాటు చేసుకొని ఆయుధాలను దాచినట్టు చెబుతున్నారు. ఇక్కడికి పోలీసులు, భద్రతా బలగాలు రాకుండా గుట్ట చుట్టూ ల్యాండ్ మైన్స్ పెట్టినట్టు సమాచారం. పలువురు ఆదివాసీలు వేట కోసం కర్రెగుట్టకు వెళ్లి ఇటీవల మృత్యువాత కూడా పడ్డారు. మావోయిస్టులు కర్రెగుట్టపై డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం అందుకున్న కేంద్ర బలగాలు స్పెషల్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టాయి. మూడు వైపుల నుంచి గుట్టను చుట్టుముట్టాయి. దీంతో పాటు హెలిక్యాప్టర్లు, డ్రోన్ల ద్వారా అణువనువూ తనిఖీ చేస్తున్నాయి. అబూజ్ మడ్ పరిధిలోని ఆదివాసీ గూడేలకు రోడ్లు వేసుకుంటూ ఆపరేషన్ మొదలు పెట్టిన సీఆర్పీఎఫ్ బలగాలు ప్రస్తుతం కర్రెగుట్ట వద్దకు చేరుకున్నాయి. అయితే ఈ ఆపరేషన్ రాష్ట్ర పోలీసులకు సంబంధం లేకుండా జరుగుతోంది. అదే విధంగా ఫారెస్టు అధికారులు సైతం కర్రెగుట్ట వైపు రావద్దంటూ సీఆర్పీఎఫ్ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు స్థానిక పోలీసులు ఎంటర్ అయ్యే అవకాశం లేదు. మావోయిస్టులు కర్రెగుట్టను సేఫ్టీ ప్లేస్?గా భావిస్తున్నారు. ఇదొక గుట్టల సముదాయం.. ఒక గుట్ట దిగగానే కొంత మైదాన ప్రాంతం ఉంటుంది.. ఆ వెంటనే గుట్ట స్టార్ట్ అవుతుంది. గుట్టల కింద సహజ సిద్ధంగా ఉండే బంకర్లు, సొరంగ మార్గాలున్నాయి. ఒక్కో బంకర్ చాలా విశాలంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సెలయేళ్లు కూడా ప్రవహిస్తూ ఉంటాయి. మూడు కాలాలూ నీటి వసతి ఉంటుందని అంటున్నారు. అయితే అబూజ్ మడ్?ను సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్న దరిమిలా.. మావోయిస్టులు కర్రెగుట్టలను సేఫ్టీ ప్లేస్ గా భావించే భారీ మొత్తంలో ఆయుధాలను తీసుకొని ఇక్కడికి వచ్చి ఉంటారని తెలుస్తోంది. ఇక్కడే డెన్ ఏర్పాటు చేసి ఉంటారనే అనుమానాలున్నాయి. ఆపరేషన్ కగార్?లో భాగంగా కర్రెగుట్టపై బేస్ క్యాంప్ ఏర్పాటు చేసుకొనేందుకు సీఆర్పీఎఫ్, భద్రతా బలగాలు రెడీ అవుతున్నాయి. ఇక్కడ ఆయుధాలను భద్రపర్చిన మావోయిస్టులు తిరిగి వస్తే వారిని పట్టుకోవడమే ఈ బేస్ క్యాంప్ లక్ష్యమని అంటున్నారు. ఈ ఆపరేషన్ మూడు నెలల పాటు కొనసాగుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనా మావోయిస్టుల ఏరివేతలో ఇది అతి పెద్ద ఆపరేషన్ గా చెబుతున్నారు.

## మైనింగ్ ఆఫీసు మూసివేత

మహబూబ్ నగర్, ఏప్రిల్ 25, : నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ శాఖ కా ర్యాలయానికి అద్దె భవనం దొరకక అవస్థలు తప్పడం లేదు. గత కొద్దికాలంగా ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో కార్యాలయం ఖాళీ చేయాలని యజమానులు ఒత్తిడి తేవడంతో అధికారులు అయోమ యంలో పడ్డారు. గత ప్రభుత్వం అన్ని శాఖలకు ఉమ్మడిగా జిల్లా ల్లో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించినప్పటికీ ఆ కార్యాలయంలో మైనింగ్ శాఖకు భవనాన్ని కేటాయించకపోవడంతో చాలాకాలంగా మార్కెట్ యార్డ్ సమీపంలోని అదే భవనంలోనే మైనింగ్ శాఖను కొనసాగిం చారు. గత కొన్ని నెలలపాటు ఖాళీ చేయా లని ఒత్తిడి తెచ్చినప్పటికీ అధికారులు స్పం దించకపోవడంతో గత రెండు రోజుల క్రితం అద్దె భవనం యజమానులు కార్యాలయానికి ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్ వంటివి తొలగించారు. కార్యాలయానికి సేవ లు అందుకునే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఆయా రెంట్ బిల్డింగ్ కోసం అన్వేషణ జరుగుతున్నప్పటికీ రెంట్ ధర ఎక్కువగా చెబుతుండడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం నిర్మించిన పాత కలెక్టరేట్ భవనం, ప్రస్తుత కలెక్టరేట్ భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని కార్యాలయాలు నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం అద్దె భవనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మై నింగ్ శాఖ కార్యాలయానికి కూడా జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయాన్ని ఏర్పాటుకు సహకరించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులు. ప్రస్తుతం జిల్లాలో మన ఇసుక వాహనం పథకం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో వినియోగదారులు సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక ఆన్లైన్ దరఖాస్తులను చేసుకుంటున్నారు. దీంతోపాటు ఆయా వినియోగదారులకు రీచ్ నుం చి ఇసుకను తరలించిన అనంతరం వాటి నివేదికలను ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉం టుంది ఆ తర్వాతే ఇసుక ట్రాక్టర్ యజమానులకు చెల్లింపులు బ్యాంకు ద్వారా పూర్తి అ వుతాయి. దీంతోపాటు మైనింగ్ శాఖ సం బంధించిన అన్ని సేవలు నిలిచిపోయాయి. దీంతో సామాన్యులు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం అద్దె భవనం కోసం జిల్లాలో అక్కడక్కడ అన్వేషణ జరుగుతోంది. ఒక ప్రాంతంలో అద్దె భవనాన్ని పరిశీలించారు. శుక్రవారం లేదా శనివారం రో జు పరిశీలించి మైనింగ్ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం సేవలు ఫోన్ ద్వారా కొనసాగిస్తూనే ఉన్నామంటున్నారు అధికారులు.

## ఉగ్రవాదులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది - సీపీఐ ఆరోపణ

కరీంనగర్ :ఇటీవల దేశంలోని పలు ప్రాంతాలలో జరిగిన వరుస ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఖండిస్తూ, కరీంనగర్ జిల్లా సీపీఐ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తెలంగాణ కమాన్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ ప్రదర్శనలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ముది వెంకటస్వామి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యల కారణంగా అమాయక ప్రజలు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఉగ్రవాదులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాద నిరోధక చర్యలను మరింత పటిష్టం చేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి వేతనంలో విజయనగరం లీస్ట్



- ఏప్రిల్ 1 నుంచి 21 వరకు సరాసరిన రూ.172
- గతేడాదితో పోలిస్తే రూ.52 తగ్గుదల
- ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయ లోపం

విజయనగరం ప్రతినిధి : రాష్ట్రంలోనే అతి తక్కువ ఉపాధి వేతనం అందుకుంటున్న జిల్లాగా విజయనగరం, ఎక్కువ వేతనం అందుకుంటున్న జిల్లాగా కోనసీమ గుర్తింపు పొందాయి. ఏప్రిల్ ఒకటి నుంచి 21వ తేదీ వరకు సరాసరి వేతనం పరిశీలిస్తే విజయనగరం జిల్లాకు రూ.172.2 లభించింది. గతేడాదితో పోలిస్తే ఒకేసారి రూ.54 తగ్గిపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టు అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది మధ్య సమన్వయం లోపించడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రంలో 70.39 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. ఆయా కుటుంబాల్లో కోటికిపైగా కార్మికులు ఉపాధి పనులపై ఆధారపడ్డారు. కొన్ని కుటుంబాలకైతే ఉపాధి హామీ పనులే జీవనాధారంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో ఈ చట్టం అమల్లోకి వచ్చాక వలస కుటుంబాల సంఖ్య కొంతమేర తగ్గిందనడంలో సందేహం లేదు. ఏటా వంద రోజుల పనిదినాలు ఉపయోగించుకుంటున్న జిల్లాల్లో విజయనగరం అగ్రస్థానంలో ఉంది. ఇందులో భాగంగానే ఎన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు, రివార్డులు కూడా అధికారులు అందుకున్నారు. ఏటా లక్ష్యానికి మించి పనులు చేపట్టిన విజయనగరం జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 1.81 కోట్ల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా 1.70 కోట్ల పనిదినాలకే పరిమితమైంది. ఈ ఏడాది ప్రారంభంలోనే పని కల్పనతోపాటు వేతనాలు గిట్టుబాటు అయ్యేవిధంగా కార్మికులను ప్రోత్సహించడంలోనూ అధికార యంత్రాంగం విఫలమైంది. సాధారణంగా ఈ జిల్లాలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు (మొదటి త్రైమాసికం) 40 శాతం పనులు జరుగుతాయి. ఈ లెక్కన ఏప్రిల్ నెలలో 53.85 లక్షల పనిదినాలు కల్పించాలని అధికారులు లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు 8.47 లక్షల పనిదినాలు మాత్రమే కల్పించారు. ఇంకా 45.38 లక్షల పనిదినాలు పది రోజుల్లో పూర్తిచేయాల్సి వుంది. దీన్ని బట్టి ఈ ఏడాది ఆరంభం నుంచే పని కల్పనలో వెనుకబాటు కనిపిస్తోంది. పని కల్పనలో ఒకటి లేదా రెండవ స్థానంలో ఉండే జిల్లా ప్రస్తుతం ఏడవ స్థానానికి పడిపోయింది. మరోవైపు ప్రభుత్వం లెక్కల ప్రకారం రోజువారీ వేతనం రూ.307 అందాల్సివుండగా, జిల్లా సరాసరి వేతనం రూ.172.2కు పరిమితమైంది. 2024-25లో సరాసరి వేతనం రూ.226.15 చొప్పున వేతనాలు అందాయి. తాజా లెక్కల ప్రకారం గతేడాదితో పోలిస్తే రూ.54 తగ్గింది. అంతకు ముందు 2023-24లో 229.43, 2022 -23లో రూ.207.86, 2021-22లో రూ.208.63, 2020-21లో రూ.238.13 చొప్పున సరాసరి వేతనాలు అందినట్టు డ్వామా రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. మూడేళ్ల క్రితం వరకు విజయనగరం జిల్లాలో అంతర్ భాగంగా ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా వేతనం కూడా ప్రస్తుతం రూ.260గా ఉంది. శ్రీకాకుళంలో రూ.232 వేతనం ఉంది. అత్యధికంగా కోన సీమ జిల్లాలో రూ.294, ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.293, అల్లూరి జిల్లాలో రోజువారీ వేతనం రూ.290 చొప్పున కనిపిస్తోంది. ఇది కూడా కష్టానికి తగిన ఫలితం కాదంటూ ఉపాధి కార్మికులు గగ్గోలు పెడుతున్న తరుణంలో జిల్లాలో రూ.172కు పడిపోవడం ఇక్కడి కార్మికులను కలవర పెడుతోంది. వేతనం పెంపుదలకు కృషి చేస్తామని డ్వామా పిడి శారదదేవీ తెలిపారు.

## పుష్కర భక్తులకు వైద్య సేవలు అందించాలి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25: జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసి నందుఅడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాల గురించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. పుష్కరాల యందు అవసరమైనటువంటి డాక్టర్స్ గురించి స్టాఫ్ గురించి క్యాంపు ల గురించి డిస్కస్ చేయడం జరిగినది డీఎంహెచ్‌వోడాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ మెయిన్ క్యాంప్ కాళేశ్వరం నందు ఆర్థోపెడిక్ డాక్టర్, అనేస్తీసియా డాక్టర్,జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ కావాలని తెలియజేయడం జరిగింది. జిల్లా ఆస్పత్రి నుండి సూపరిం డెంట్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లు తమ వద్ద తక్కువగా ఉన్నారని హాస్పిటల్ నిర్వహణకు వారి సేవలు చాలా అవసరమని, పుష్కరాల నిర్వహణకు వేరే డిస్ట్రిక్ట్ నుండి స్పెషల్ డాక్టర్స్ ని తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భముగా ర్యాలీ,వారి వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని డీ ఎం హెచ్ వో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల ఆఫీసర్లు, సంబంధిత ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

### మహ్మాద్ అబ్దుల్ రజాక్



జనగామ రూరల్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమనీ పెంబర్తి జామియా మజీద్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ రజాక్ తెలిపారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదులను వారి హింసాత్మక చర్యలను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండిస్తోందనారు. దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేసే చర్యలకు పూనుకోవాలనారు. ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని శక్తిని కల్పించాలని గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ ఉప అధ్యక్షుడు ఆరిఫ్, ఇబ్రహీం, ఖదీర్, అంజద్, తాహెర్, సల్మాన్, ఆసిఫ్, ఖలేక్, సమీర్, సలీం, అహ్మద్, చోటేమియా, ముబారక్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో సరుకుల్లా బర్త్ సర్టిఫికేట్లు.. రూ.15 వేలు

హైదరాబాద్, ఏప్రిల్ 25, : దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమ యంలో తెలంగాణలోని కొందరు ఉద్యోగుల తీరు ఆందోళన కలిగి స్తోంది. కొందరు ఉద్యోగులు డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్లు జారీ చేసే స్థాయికి దిగజారడం దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుంది. ప్రభుత్వ యంత్రా ంగంలోని కొందరు వ్యక్తులు స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. వ్యవస్థ లోని అవినీతిని, బాధ్యతా రాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి. దేశంలో అక్రమంగా ప్రవేశిం చిన ఇద్దరు బంగ్లాదేశీయులకు నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులు జారీ చేసి వారు పాస్‌పోర్ట్ పొందేలా చేసిన ఘటనలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి జి.సుధీర్ కుమార్ , మహ్మద్ ముఖీబ్, టి.సాయి కిరణ్, జి.రంజనీకాంత్ , బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్, రోహన్ షాలను అదుపులోకి తీసుకు న్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు హసిబుల్ ఢాకా నుంచి నాలుగేళ్ల క్రితం రూ.25 వేలు చెల్లించి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కతాలో జోవన్ చౌదరి అనే నకిలీ పేరుతో ఆధార్ కార్డు పొందాడు. అక్కడ కరాటే కోచ్‌గా పనిచేస్తూ.. 2023లో మలక్‌పేట్‌కు చెందిన జయాచౌదరితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. తాను కోల్‌కతా పౌరుడినంటూ నమ్మించి ఆమెను వివాహం చేసుకున్నాడు. మలక్‌పేట్‌లో నివాసం ఉంటున్న హసిబుల్..నార్సింగిమున్సిపాలిటీ ఉద్యోగిసుధీర్‌కు రూ.15, 000 లంచంఇచ్చి నకిలీ జననధ్రువీకరణ పత్రంసేకరించాడు. తరువాత ఓటరు కార్డుకూడా పొందాడు. ఇదే మార్గంలో బంగ్లాదేశ్‌కే చెందిన రోహన్ షాకూ నకిలీ బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ఇప్పించా డు. వీరిద్దరూ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయగా.. అనుమానాస్పదంగా ఉండటంతో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది.మఫ్టీలోనార్సింగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన పోలీసులు ఫేక్ బర్త్ సర్టిఫికేట్ కావాలని అడగగానేసుధీర్ అంగీకరించడంతోబండారం బయటపడింది. ఆరు గురు నిందితులనుఅరెస్టు చేసి మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

## సన్మానం చేసిన ఎంపీడీవో..



కమాన్ పూర్ ఏప్రిల్ 25: కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఆడెపు (స్మామ్రాట్) రాజేష్ దంపతుల ను కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత ఎంపీ ఓ కాటం భాస్కర్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గత శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు రాజేష్ తమవంతుగా యూనిఫారాలను కుట్టి అందజేశారు. దీంతో రాజేష్ ను ఎంపీడీవో లలిత భాస్కర్లు అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి, మరియు సిబ్బంది మేడగోని శ్రీనివాస్ గౌడ్, రాజు, నల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జేఏసీ ఎన్నిక





కమాన్ పూర్ ఏప్రిల్ 25.: పెద్దపెల్లి జిల్లా : తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట రాజయ్య ని మరియు జిల్లా జనరల్ సెక్రెటరీగా కళాధర్ రెడ్డి నియమించారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మరియు రెడ్డి రాంరెడ్డి మరియు కృష్ణ ఫర్ మరియు ప్రసాద్ ప్రకటించారు. ఈ పదవి రావడానికి ఎంతగానో కృషి చేసినటువంటి రాష్ట్ర వైస్ చైర్మన్ బోగే పద్మ కి మట్ట రాజన్న కళాధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని అలాగే ప్రత్యేక తెలంగాణలో ప్రతి ఉద్యమకారుల్ని గుర్తించి వారికి పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి ఈ పదవి రావడం పట్లమేదరి లింగస్వామి పంతకాని రవి దాసరి ప్రసాద్ గట్టపెల్లి మండలం నుంచి బండ సురేష్ గాదం శంకర్ హర్షం వ్యక్తం చేశారు. కాగా ఉద్యమకారుల హక్కులకై పోరాటం చేస్తామని రాజయ్య మరియు కళాధర్ రెడ్డి పేర్కొన్నారు.

## మహబూబాబాద్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు



మహబూబాబాద్: మహబూబాబాద్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గౌస్ పాషా ఇంట్లో ఏసీబీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు దాడులు చేశారు. కురవి రోడ్డులో ఉన్న ఆయన నివాసంతోపాటు మహబూబా బాద్, జమ్మికుంట, హైదరాబాద్‌లోని ఆయన బంధువుల ఇండ్లలోనూ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. అవినీతి ఆరోపణ ల దృష్ట్యా ఇప్పటికే ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. గతంలో మహబూ బాబాద్‌లో డీటీఓగా పనిచేస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. దీంతో ప్రస్తుతం ఆయన ఖాళీగా ఉంటున్నారు.

## అఘోరి అరెస్ట్... విచారణ... హై డ్రామా..



మెదక్, ఏప్రిల్ 25, : ఘోరీ.. తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తోంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన యువకుడు శ్రీనివాస్ అఘోరీగా మారినట్లు ప్రచారం చేసుకుంటున్నాడు. శ్మశానంలో పూజలు, రోడ్లపై హల్‌చల్ చేస్తూ.. పోలీసులను, సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాడు. ఇటీవల ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అఘోరిపై పోలీసులకు ఫిర్యాదులు అందడంతో అరెస్టు చేశారు. అతడిని జైలుకు తరలించే క్రమంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తున్న అఘోరీ తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి. అతడి వయసు 27 ఏళ్లు. కేదార్‌నాథ్‌లో సాధువుగా జీవిస్తున్నాడు. అతను తన కలలో 'అర్ధనారీశ్వర' రూపాన్ని చూసినట్లు పేర్కొన్నాడు, దీని స్ఫూర్తితో లింగ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలని నిర్ణయించాడు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరిగినట్లు వైద్యులు గుర్తించారు. చెన్నైలో మొదటి శస్త్రచికిత్స.. : మొదటి దశలో, అతని శరీరం నుంచి కొన్ని పురుష అవయవాలు (పురుష జననేంద్రియాలు) తొలగిం చబడ్డాయి. ఈ శస్త్రచికిత్స తర్వాత అతను ఇండోర్‌కు తిరిగి వచ్చి, తన ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి అధికారిక పత్రాలను నవీకరిం చాడు.జూన్ 28, 2024న, ఇండోర్‌లోని భండారీ హాస్పిటల్‌లో డాక్టర్ అశ్విన్ దాస్ (ప్లాస్టిక్, కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్) నేతృత్వంలో ఐదు గంటల పాటు జరిగిన శస్త్రచికిత్సలో అతను పురుషుడి నుంచి స్త్రీగా పూర్తిగా మార్పిడి చెందాడు. ఈ శస్త్రచికిత్స విజయవంతమైనట్లు వైద్యులు ప్రకటించారు. అయితే, వైద్యులు అతను 'అర్ధనారీశ్వర' రూపాన్ని సాధించినట్లు పేర్కొన్న ఊహాగానాలను ఖండించారు, ఇది కేవలం లింగ మార్పిడి శస్త్రచికిత్స అని స్పష్టం చేశారు.అఘోరీలు శైవ సంప్రదాయంలో భాగమైన సాధువులు, వారు సాంప్రదాయిక సామాజిక నిబంధనలను తిరస్కరించి, ఆధ్యాత్మిక మోక్షం కోసం తీవ్రమైన సాధనలు చేస్తారు. అఘోరీ సంస్కృతిలో 'అర్ధనారీశ్వర' ఒక పవిత్ర భావన, ఇది పురుష, స్త్రీ శక్తుల సమన్వయాన్ని సూచిస్తుంది. ఈ సాధువు తన లింగ మార్పిడిని ఈ ఆధ్యాత్మిక ఆదర్శంతో ముడిపెట్టినప్పటికీ, ఇది అఘోరీ సంప్రదాయంలో సాధారణ ఆచారం కాదు. అఘోరీలు సాధారణంగా శారీరక మార్పుల కంటే మానసిక, ఆధ్యాత్మిక సాధనలపై దృష్టి పెడతారు.లింగ మార్పిడి శస్త్రచికిత్స లేదా జెండర్ అఫర్మేషన్ సర్జరీ, ఒక వ్యక్తి యొక్క శారీరక లక్షణాలను వారి లింగ గుర్తింపుకు అనుగుణంగా మార్చే వైద్య ప్రక్రియ. ఈ సాధువు విషయంలో, అతను పురుషుడి నుంచి స్త్రీగా మారేందుకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ ప్రక్రియలో సాధారణంగా ఈ క్రింది దశలు ఉంటాయి.వైద్య పరీక్షలు: శస్త్రచికిత్సకు ముందు, రోగి యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి హార్మోన్ స్థాయిలు, రక్త పరీక్షలు, మానసిక సంప్రదింపులు నిర్వహించబడతాయి. జెండర్ డిస్ఫోరియా (లింగ గుర్తింపు వల్ల కలిగే మానసిక ఒత్తిడి) నిర్ధారణ కీలకం.హార్మోన్ థెరపీ: ఈస్ట్రోజన్, ప్రొజెస్టెరోన్ వంటి హార్మోన్లను నిర్వహించడం ద్వారా స్త్రీ లక్షణాలను పెంపొందించడం. ఈ సాధువు హార్మోన్ థెరపీ తీసుకున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.జైలులో హైడ్రామా..: ఇదిలా ఉంటే.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన అఘోరీ శ్రీనివాస్, శ్రీవర్షిణీ కేసు జైలు వరకూ వివాదాస్పదంగా మారింది. మోసం కేసులో అరెస్టయిన అఘోరీ, జైలులో తన భార్య వర్షిణీని తన వద్దే ఉంచాలని రచ్చ చేయడం, ట్రాన్స్‌జెండర్ గుర్తింపు వల్ల జైలు అధికారులు ఎదుర్కొన్న సమస్యలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చాయి.అఘోరీ శ్రీనివాస్, ఒక మహిళా నిర్మాతను పూజల పేరుతో రూ.10 లక్షలు తీసుకుని మోసం చేసిన ఆరోపణలతో మోకిలా పోలీసులచే అరెస్టయ్యాడు. ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు అతన్ని ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రెండు గంటల పాటు విచారణ తర్వాత, అతన్ని చేవెళ్ల కోర్టులో హాజరు చేయగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.సంగారెడ్డి జిల్లాలోని కంది సబ్ జైలుకు తరలించినప్పుడు అఘోరీ శ్రీనివాస్ అరుపులు, కేకలతో హైడ్రామా సృష్టించాడు. తన భార్య శ్రీవర్షిణీని తనతోనే ఉంచాలని, ఆమె లేకుండా తాను ఉండలేనని గట్టిగా అరిచాడు. అతని ప్రవర్తనతో జైలు సిబ్బంది, పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అఘోరీ తన భార్యతో ఒకే బ్యారక్‌లో ఉండాలని డిమాండ్ చేయడం వివాదానికి కారణమైంది.రిమాండ్ ప్రక్రియలో భాగంగా అఘోరీని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా, వైద్యులు అతన్ని ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించారు. ఈ గుర్తింపు కారణంగా కంది సబ్ జైలు అధికారులు అతన్ని జైలులోకి అనుమతించడానికి నిరాకరించారు. అఘోరీని మహిళా ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా, పురుష ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా అనే సందిగ్ధంతో జైలు అధికారులు పోలీసులకు తిరిగి అప్పగించారు. మరోసారి లింగ నిర్ధారణ పరీక్షల తర్వాత, కోర్టు సూచనల మేరకు అఘోరీని చంచల్‌గూడ జైలుకు తరలించారు.అఘోరీతోపాటు అరెస్టయిన శ్రీవర్షిణీ, తన తల్లిదండ్రులతో వెళ్లేందుకు నిరాకరించింది. దీంతో ఆమెను హైదర్‌షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ హోంకు తరలించారు. వర్షిణీని తనతో జైలులో ఉంచాలని అఘోరీ చేసిన డిమాండ్ పోలీసులకు సవాలుగా మారింది. వర్షిణీ కుటుంబం, ఆమెను అఘోరీ మాయమా టలతో బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని ఆరోపిస్తోంది, ఇది ఈ కేసుకు మరో కోణాన్ని జోడించింది.అఘోరీ రచ్చ మధ్యలో, పోలీసులు సహనంతో వ్యవహరించారు. అఘోరీ తన భార్యతో కలిసి విచారణలో సహకరిస్తానని చెప్పడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, అతని ట్రాన్స్‌జెండర్ గుర్తింపు, జైలు బ్యారక్ సమస్య, వర్షిణీతో సంబంధం వంటి అంశాలు ఈ కేసును సంక్లిష్టంగా మార్చాయి.

# ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !



పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా... సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృ ద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉ గ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేథానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ధి చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతప రమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మొహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ -ఏ -తోయిబా, జైష్ -ఏ -మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించ రాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారే యాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉ గ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపో వడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితు ల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకం గా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమాన వీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకు ంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవా దులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమై న ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉ న్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉ న్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ పట్టాలి.

## జర్నలిస్ట్‌పై బిజెపి కార్యకర్తల దాడి



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి విషయంలో వచ్చే పలు అనుమానాలు, ప్రశ్నలను బిజెపి నాయకులు, కార్యకర్తలు సహించలేకపోతున్నారు. ఈ విషయంలో ప్రశ్నలు సంధించిన జర్నలిస్టులపైనా కాషాయ మూకలు దాడికి దిగుతున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో బిజెపి చేపట్టిన నిరసనలను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించడంతో అక్కడి బిజెపి కార్యకర్తలు వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ నిరసనల్లో బిజెపి శాసనసభ్యులు దేవిందర్ మాన్యాల్, రాజీవ్ జస్రోటియా, భరత్ భూషణ్ పాల్గొన్నారు. ముష్కరుల దాడికి దారి తీసిన భద్రతా లోపాల గురించి జర్నలిస్టు రాకేశ్ శర్మతో పాటు ఇతర జర్నలిస్టులు కూడా ప్రశ్నలు లేవనెత్తారు. ఇలా అడగటాన్ని జీర్ణించుకోలేని బిజెపి ఎమ్మెల్యేలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జర్నలిస్టులు వేర్పాటువాద భాషను మాట్లాడుతున్నారని బిజెపి నేత హిమాన్షు శర్మ ఆరోపించారు. దీనిపై జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆగ్రహానికి గురైన బిజెపి కార్యకర్తలు రాకేశ్ శర్మపై దాడి చేశారు. ప్రస్తుతం ఈ దాడికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ దాడి నుంచి డిఎస్‌పి రవీందర్ సింగ్ తనను కాపాడారనీ, ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్చారని బాధితుడు

## ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం

### గ్రామంలో కరెంట్ షాక్



బైరెడ్డిపల్లె (చిత్తూరు) : మండలంలోని గంగినాయనపల్వంచాయతీ పరిధిలోని కొత్తఇండ్లులో నెల రోజులుగా విద్యుత్ షాక్ తగిలి పలువు రికి తీవ్రగాయాలై ఆస్పత్రుల పాలవుతున్నా ట్రాన్స్కో అధికారులు పట్టించుకోవడం లేదని గురువారం రాత్రి గ్రామస్తులు నిరసన తెలిపా రు. గ్రామానికి చెందిన శివకుమార్ భార్య హేమావతి (23) గురువా రం రాత్రి 9గంటల సమయంలో ఫ్యాన్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురయ్యారు కుటుంబసభ్యులు బైరెడ్డిపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రాత్రి సమయంలో డాక్టర్ అందుబాటులో లేక సరైన వైద్యం అందక ప్రైవేటు వాహనంలో మెరుగైన చికిత్స కోసం వీకోట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ గ్రామస్తులు గత నెలరోజులుగా గ్రామంలో విద్యుత్ సమస్య నెలకొన్నా ట్రాన్స్కో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతు న్నారు. ఇప్పటికైనా పెను ప్రమాదం సంభవించకముందే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## భూ భారతి చట్టం ఆధారంగానే
# భూముల నిర్వహణ



వరంగల్, ఏప్రిల్ 25, : తెలంగాణలో భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ఈ సేవలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. మరోవైపు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారులు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. మండలాల వారీగా వీటిని చేవడుతూ... కొత్త చట్టం ప్రయోజనాలను వివరిస్తున్నారుభూముల నిర్వహణతో పాటు రిజిస్ట్రేషన్ల వంటి అంశాలన్నీ కూడా భూ భారతి పోర్టల్ ఆధారంగానే జరగనున్నాయి. గతంలో ఉన్న ఆర్వోఆర్-2020ను రద్దు కావటంతో... భూ భారతి చట్టం ఆధారంగానే భూముల నిర్వహణ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వంటి ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులను కూడా తీసుకువచ్చింది.రైతులకు ఇబ్బందులు లేకుండా కొత్త చట్టంలో కీలక సెక్షన్లను పొందుపర్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు కూడా కొత్త చట్టంలో భద్రతాపరమైన సెక్షన్లను ఏర్పాటు చేశారు. పోర్టల్ లో చూస్తే లావాదేవీల నిర్వహణతో పాటు సమాచార సేవలను వేర్వురుగా పొందుపరిచారు. అయితే ఇందులో నిషేధిత భూముల జాబితాను కూడా పొందుపరిచారు.

నిషేధిత భూముల వివరాలను ఇలా చెక్ చేసుకోండి: నిషేధిత భూమి వివరాలు తెలుసుకునేందుకు ముందుగా భూ భారతి అధికారిక పోర్టల్ లోకి వెళ్లాలి. హోం పేజీలో కనిపించే సమాచార సేవల్లోకి వెళ్లాలి. ఇక్కడ నిషేధిత భూములు అనే ఆప్షన్ ఉ ంటుంది.నిషేధిత భూముల ఆప్షన్ పై క్లిక్ మరో పేజీ ఓపెన్ అవుతుంది.ఇక్కడ జిల్లా, మండలం, గ్రామ వివరాలను నమోదు చేయాలి. అక్కడ సూచించే కోడ్ ను ఎంట్రీ చేయాలి. సబ్మిట్ చేస్తే గ్రామం వారీగా నిషేధిత భూముల వివరాలు డిస్ ప్లే అవుతాయి.నిషేధిత భూములపై లావాదేవీలు నిర్వహించడానికి వీలు ఉండదు.గతంలో ధరణి పోర్టల్ ఉండగానే..ఈ భూముల వివరాలను ప్రత్యేక కాలమ్ లో ఉంచారు. అయితే కొన్ని పట్టా భూములు కూడా ఈ జాబితాలో చేరాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. వీటిని పరిశీలించి.. తొలగించే అధికారం కలెక్టర్లకు ఉండేది. అయితే ఈ విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయనే విమర్శలు వచ్చాయి. అయితే ప్రస్తుతం భూమి స్వరూపానికి సంబంధించి పూర్తి వివరాలను సమర్పిస్తే... కలెక్టర్ పరిశీలించి... నిషేధిత జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతోంది.ఇక రాష్ట్రంలో భూ హక్కుల ఏ విధంగా సంక్రమించినప్పటికీ మ్యుటేషన్ చేసి రికార్డుల్లో నమోదు చేస్తారు. కొత్తగా ఇచ్చే పాసుపుస్తకాల్లో సర్వే మ్యాప్ ఉంటుంది. భూ సమస్యల పరిష్కానిరి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. భూ హక్కుల రికార్డుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చు. ధరణి వ్యవస్థలో అప్పీల్ వ్యవస్థకు చోటు కల్పించలేదు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అక్రమంగా ప్రభుత్వ భూములపై పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉ ంటుంది.

## పాక్కు వత్తాసు పలికిన అస్సాం ఎమ్మెల్యే అరెస్ట్.. దేశద్రోహం కేసు నమోదు

గువహటీ: పహల్గాంలో ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే, అస్సాంలోని మంకాచార్ నియోజకవర్గానికి చెందిన ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమీనుల్ ఇస్లాం.. పహల్గాం ఘటనలో పాకిస్థాన్ను సమర్థిస్తున్నట్లు ఆరోపణలున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ సీరియస్ అయ్యారు. సీఎం ఆదేశాలతో ఎమ్మెల్యేని అరెస్టు చేసి, దేశద్రోహం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో సాధించాలి

## డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు



కమాన్ పూర్ ఏప్రిల్ 25.ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో సాధించాలి అని సింగరేణి సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. పని గంటలు పూర్తి స్థాయిలో వినియోగించాలి అని డైరెక్టర్ పిపి, మరియు పా .కె.వెంకటేశ్వర్లు ఓసిపి3 ప్రాజెక్ట్ సందర్శన లో అన్నారు. ఆర్జీ 2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్ ను సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్, ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తో కలిసి సంధార్శించారు. ముందుగా ఓసిపి-3 కృషి భవన్ నందు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు అధికారులతో కలిసి సమావేశము నిర్వహించి గనికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు, ఓవర్ బర్డన్ లక్ష్యాలు అడిగి తేలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలు యంత్రాల వినియోగం పెంచుకోవాలని తదితర విషయాలను అధికారులకు సూచించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉద్యోగులకు అందిస్తున్న క్యాంటిన్ సదుపాయాలను పరిశీలించి, స్వయంగా అధికారులతో మరియు ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అలాగే ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, క్వారిలోనికి దిగి డ్రాగ్ లైన్, కోల్ బెంచ్ మరియు ఆర్వీఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. అనంతరం సిహెచ్పీ నుండి బొగ్గు రవాణా విషయాలను తెలుసుకున్నారు. వర్షాకాలం వచ్చే లోగా ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని డైరెక్టర్ ప్రాజెక్ట్ %ఆ% ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని, మంచి నీరు, మజ్జిగ తీసుకోవాలని వారు తెలిపారు.వారి వెంట వెంట ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్,ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజినీర్ నర్సింహారావ్, ప్రాజెక్ట్అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సిఏంఓఏఐ ప్రతినిధి నర్సింహులు, డిజిఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమర్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, డీజీఎం విజయ్ కుమార్, సిహెచ్పీ ఇంచార్జ్ సదానందం, సీనియర్ ఎస్టాట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు ప్రతినిధులు మరియు నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం తదితరులు ఉన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లష్మీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇలా త్రిపాఠి శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి , శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీయుత సబ్- కలెక్టర్, మిర్యాలగూడ తహసీల్దార్, హరిబాబు ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో (60) మంది నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగింది.ఇట్టి విషయమై సబ్ కలెక్టర్,మిర్యాలగూడ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం లక్ష్మిపురం,రుద్రారం గ్రామం లోని సర్వే నెం. 437 లో గల ప్రభుత్వ భూమిని చదును చేసి, రాళ్లు మరియు రప్పలు తొలగించి ఇండ్ల స్థలాలు గా ఏర్పాటు చేసి, అట్టి గ్రామానికి చెందిన అర్హత కలిగిన (60) మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఇట్టి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల పట్టాలు ఇచ్చిన భూమిలో ఇండ్లు నిర్మించుట కొరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిపోంది ఇండ్లు నిర్మాణం చేయుటకు గాను వేసులుబాటు కలిపించడం జరుగుతుందని మరియు ఇందిరమ్మ కాలనీ గా ఇట్టి స్థలాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్బర్ నగర్ లో ఎంపి వంశికృష్ణ పర్యటన

పెద్దపల్లి: రామగుండం అక్బర్ నగర్ లో ఎన్టిపిసి బూడిద పైప్ లైన్ పగిలి ఇండ్లలోకి చేరి దెబ్బతిన్న ఇండ్లను పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. నష్టపోయిన తమను ఆదుకోవాలనీ అయనను కాలనీ వాసులు కోరారు. ఎన్టిపిసి అధికారులను పైప్ లైన్ పగలడానికి గల కారణాలు ఎంపి తెలుసుకున్నారు. వంశీ మాట్లాడుతూ ఫ్లాయాస్ అనేది ఒక విషపూర్తిమైంది... అలాంటి విషయం లో ఎన్టిపిసి యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలి. ఈ యాష్ వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. బూడిదతో నిండిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. పైప్ లైన్ ప్రమాదంపై ఎన్టిపిసి అధికారులతో చర్చించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.రామగుండం ప్రజల రక్షణే ఎన్టీపీసీ ప్రథమ బాధ్యత. ఈ నిర్లక్ష్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

జననినాదం

# అంగన్‌వాడీ కేంద్రాల కుతకుత..



కరీంనగర్ ఏప్రిల్ 25: కరీంనగర్ జిల్లాలో ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉదయం ఏడింటి నుంచే పుడమిపై పంజా విసురుతున్నాడు. మరో నెలన్నర దాకా వదిలిపెట్టేది లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల చేరువకు చేరాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతూ ఉదయం 10 గంటల నుంచి ఇళ్లకే పరిమితమవుతున్నారు. విద్యార్థులకు పరీక్షలు కూడా ముగియగా, ప్రభుత్వం వేసవి సెలవులు కూడా ప్రకటించింది. కానీ, అంగన్‌వాడీ కేంద్రాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నడుస్తున్నాయి. వీటిలోకి వచ్చే చిన్నా రులు, బాలింతలు, గర్భిణులకు వేసవిలో అందించాల్సిన కనీస సౌకర్యాలు కరువవగా, వారంతా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ప్రధానంగా పూర్వ ప్రాథమిక విద్య కోసం కేంద్రాల్లోకి వచ్చే చిన్నారుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఉదయం హుషారుగా వస్తున్న వారంతా మధ్యాహ్నం వరకు తోటకూర కాడలా వాడిపోతున్నారు. విశాలమైన గదిలో మంచినీటి వసతితో పాటు గాలి కోసం ఫ్యాన్ కూడా విధిగా కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే అధికారుల పట్టింపు లేనితనం, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి జిల్లాలోని అనేక కేంద్రాల్లో ఈ సౌకర్యాలు కొరవడ్డాయనే విమర్శలు వస్తున్నాయి. దీంతో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు పంపడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండి కూలీ, నాలీ చేసుకునే వారికి మాత్రం పంపక తప్పని పరిస్థితి. అలాగే పౌష్టికాహారం కోసం గర్భిణులు, బాలింతలు కూడా కేంద్రాలకు విధిగా వెళ్లాల్సి ఉండగా, వారి పరిస్థితి కూడా ఇలాగే ఉన్నది. జిల్లాలో మొత్తం 777 కేంద్రాలు ఉండగా, వీటి ద్వారా 9650 మంది చిన్నారులు, 3620 మంది గర్భిణీలు, 4000 మంది బాలింతలు సేవలు పొందుతున్నారు. వీరందరి కోసం

### ఉక్కపోతతో ఉసూరుమంటున్న చిన్నారులు

జిల్లాలో 307 సొంత భవనాలు మాత్రమే ఉండగా, అద్దె పవనాలు 211, ఇతర భవనాల్లో 119 కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో విద్యుత్ సరఫరా లేని కేంద్రాలు 125 వరకు ఉండగా, విద్యుత్తు ఉన్న ఫ్యాన్లు లేని కేంద్రాలు 100 వరకు ఉన్నట్లు అంగన్వాడి వర్గాల ద్వారా తెలుస్తుంది. గతేడాది నుంచి మార్చిలోనే ఎండలు మండుతుండగా, కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై అటు నిర్వాహకులు, ఇటు చిన్నారులు, బాలింతలు, గర్భిణీల నుంచి తీవ్ర అసహనం వ్యక్తం అవుతోంది. కొన్నిచోట్ల కేంద్రాలకు సమీపంలో చెట్ల కింద చిన్నారులకు చదువులు చెబుతుండగా, విధిలేని చోట మాత్రం చీకటి గదుల్లో ఉక్కపోతతోనే నెట్టుకొస్తున్నారు. దాంతో, చాలా కేంద్రాల్లో చిన్నారులు, లబ్ధిదారుల హాజరుశాతం తగ్గుతుంది. ఉదయం 8 గంటలకు కేంద్రాలు తెరుస్తున్నప్పటికీ రావడానికి వెనుకాడుతున్నట్లు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. కేంద్రాలకు రావాలని ఒత్తిడి చేసి సిబ్బంది తీసుకెళ్తున్నా గదుల్లో వేడికి చిన్నారులు తట్టుకోలేక పలు చోట్ల అస్వస్థతకు గురైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమ పిల్లలను పంపేందుకు పెద్దగా ఆసక్తి కనబరచటం లేదు. ఫలితంగా కనీస సౌకర్యాలు లేని సెంటర్లన్నీ లబ్ధిదారులు లేక బోసిపోతున్నాయి. తద్వారా కొన్ని కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి ద్వారా భోజనాన్ని వండిపెట్టడం లేదు. మరికొన్ని చోట్ల భోజనం వండిపెడితే బాక్సుల ద్వారా ఇంటికి తీసుకెళ్తున్నారు. మునుముందు కూడా ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉండటంతో, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని, లబ్ధిదారుల ఇంటికే సరుకులు అందించాలనే డిమాండ్ పెరుగుతున్నది.

అవసరమైన చర్యలకు ప్రతిపాదనలు పంపాం..: జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉన్న క్రమంలో, కేంద్రాల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు కేంద్రాలను నడిపిస్తున్నాం. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఉదయం పూట ఆటపాటలతో చదువు చెప్పి భోజనం పెట్టిన అనంతరం ఇంటికి పంపించేలా చూస్తున్నాం.

## పరిసరాల పరిశుభ్రతతో మలేరియా అంతం

### ఆరోగ్యశాఖ సూపర్వైజర్ అకులప్ప



నార్పల (అనంతపురం) : పరిసరాల పరిశుభ్రతతో మలేరియాను అంతం చేయవచ్చునని ఆరోగ్యశాఖ సూపర్వైజర్ అక్కులప్ప అన్నారు మండల కేంద్రంలోని స్థానిక కోటవీధిలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సూపర్వైజర్ మాట్లాడుతూ మలేరియా దోమకాటు వల్లవ్యాప్తి చెందుతు ందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని తగిన జాగ్రత్తలు పాటిస్తే మలేరియాను సమూలంగాఅంతం చేయవచ్చుననిఅన్నారుఈ కార్యక్ర మంలో వార్డు సభ్యురాలు సావిత్రి, శేఖర్ స్వామి ఏఎన్ఎం అరుణ ఆశా కార్యకర్తలు ఫాతిమా, అంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 25: రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. శుక్రవారం మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కొండంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో ప్రారంభించిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మల్హర్ సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య తో కలసి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. వరి దాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐత రాజిరెడ్డి,కొండ రాజమ్మ, లకవత్ సవేందర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తాడేపల్లిగూడెం నిట్ సమీపంలో రోడ్డు ప్రమాదం. ఒకరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు

తాడేపల్లిగూడెం: నిట్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరోకరికి తీవ్ర గాయాల్యాయి. ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్నారు. కరణం వెంకటేశ్వరరావు (30) సంఘటన స్థలంలోని మృతిచెందగా, నవీన్ అనే యువకుడు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాయలైన నవీన్ కి చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వెంకటేశ్వరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియాస్పత్రికి తరలించారు.

# యుద్ధం వస్తే.. ఎవరి బలం ఎంత.. సైన్యం ఎంత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25, : భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడితో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్‌లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్‌లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్‌పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్‌తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్‌స్పేస్‌ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీయులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్‌లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది.భారత్‌తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్‌తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్‌లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్‌తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది.మరోవైపు.. సైనిక పరంగా, ఆయుధాల పరంగా, రక్షణ శాఖ బడ్జెట్ పరంగా చూస్తే.. భారత్‌తో అసలు పాకిస్తాన్ పోటీపడే స్థితిలో కూడా లేదు. భారత్ వద్ద 14 లక్షల మంది సైనికులు ఉండగా.. పాకిస్తాన్ వద్ద కేవలం 6.5 లక్షల మంది సైన్యం మాత్రమే ఉంది. ఇక రిజర్వ్ ఫోర్స్‌లు భారత్ వద్ద 11 లక్షలు ఉండగా.. పాకిస్తాన్‌కు కేవలం 5 లక్షలు మాత్రమే ఉంది. 2024లో భారత రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లు కాగా.. పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ 11 బిలియన్ డాలర్లు మాత్రమే కేటాయించారు. ఫైటర్ జెట్‌లు (సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్) భారత్ వద్ద 600 కంటే ఎక్కువ ఉండగా.. పాకిస్తాన్ వద్ద 350 (జేఎఫ్-17, ఎఫ్-16, మిరాజ్) ఉన్నాయి.యుద్ధ ట్యాంకులు భారత్ వద్ద 4,500కు పైగా ఉండగా.. పాక్ వద్ద కేవలం 2,400 మాత్రమే ఉన్నాయి. నౌకా శక్తిలో భారత్ వద్ద 1 ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, డిస్ట్రాయర్స్, సబ్‌మెరైన్లు ఉన్నాయి. కానీ పాకిస్తాన్ వద్ద నౌకా శక్తి పరిమిత సంఖ్యలోనే ఉంది. ఇక న్యూక్లియర్ ఆయుధాలు భారత్ వద్ద 160 నుంచి 170 ఉన్నట్లు అంచనా ఉండగా.. అదే పాకిస్తాన్ వద్ద 160 నుంచి 165 అణ్వాయుధాలు ఉన్నట్లు అంచనా ఉంది. ఈ ఒక్క అణ్వాయుధాల విషయంలో మాత్రం భారత్‌ను ఢీకొట్టే సత్తా పాకిస్తాన్‌కు కనిపిస్తోంది. మిస్సైల్ శక్తిలో భారత్ వద్ద అగ్ని, బ్రహ్మోస్ వంటి అగ్రశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిస్సైళు ఉన్నాయి. అదే పాక్ వద్ద షాహీన్, గౌరీ, బాబుర్ మిస్సైళ్లు ఉన్నాయి.పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది.యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్ట దు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.


## ఏఐతో 2030నాటికి డేటా సెంటర్ల విద్యుత్ వినియోగం రెట్టింపు




పారిస్ : కృత్రిమ మేథస్సు (ఎఐ)తో 2030 నాటికి డేటా సెంటర్ల విద్యుత్ వినియోగం రెట్టింపు కానుంది. ఎఐ వినియోగంతో ఇంధన భద్రత, కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాల లక్ష్యాలకు కొత్త సవాళ్లు ఎదురుకానున్నాయని తెలిపింది. ఎఐ ఇంధన ప్రభావాలపై అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) గురువారం తన మొదటి నివేదికను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. 2030 నాటికి డేటా సెంటర్లు ప్రపంచ ఇంధనంలో సుమారు 3శాతం వినియోగిస్తాయని నివేదిక తెలిపింది. డేటా సెంటర్ విద్యుత్ వినియోగం 2030 నాటికి సుమారు 945 టెరావాట్ అవర్స్ (టిడబ్ల్యుహెచ్)కి చేరుకుంటుంది. ఇది ప్రస్తుత జపాన్ విద్యుత్ వినియోగం కంటే కొంచెం ఎక్కువే. ఇతర డిజిటల్ సేవలకు పెరుగు తున్న డిమాండ్‌తో పాటు ఈ వృద్ధికి ఎఐ అత్యంత ముఖ్యమైన చోదకశక్తిగా మారనుందని నివేదిక పేర్కొంది. గతేడాది ప్రపంచ విద్యుత్ వినియోగంలో డేటా సెంటర్లు సుమారు 1.5శాతం ప్రాతి నిధ్యం వహించాయి. గత ఐదేళ్లలో ఏడాది 12శాతం పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, యూరప్, అమెరికా దేశాలు కలిసి డేటా సెంటర్ వినియోగంలో సుమారు 85 శాతం వాటా కలిగి ఉన్నాయి. అదే సమయంలో, విద్యుత్తును మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి, మరియు వినియోగించేందుకు ఎఐ అవకాశాలను కల్పిస్తుందని ఐఇఎ పేర్కొంది. పెద్ద టెక్ కంపెనీలు తమ పెరుగుతున్న విద్యుత్ అవసరాన్ని మరింతగా గుర్తిస్తున్నాయని తెలిపింది. అణురియాక్టర్ల నుండి విద్యుత్‌ను సేకరించేందుకు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. డేటా సెంటర్ల పెరుగుదల కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాలను కూడా పెంచుతోంది. ప్రస్తుతం 180 మిలియన టన్నుల సిఒ2 నుండి 2035 నాటికి 300 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని ఐఇఎ తెలిపింది. 2024లో అంచనా వేయబడిన 41.6బిలియన్ టన్నుల ప్రపంచ ఉద్గారాలలో ఇది కనీస వాటాగా ఉంటుందని పేర్కొంది.

## ఉగ్రదాడిపై ప్రతీకారం ఇలా..

### భారత్ ముందు నాలుగు మిలిటరీ ఆప్షన్‌లు



మూడు రోజుల క్రితం పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి తో భారత్ ఉలిక్కిపడింది. ఈ దాడిలో 26 మంది అమాయాక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై ప్రతీకారంతో రగిలిపోతోంది. ఈ క్రూరమైన దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్ పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. భవిష్యత్తులో ఆర్థికంగా కోలుకోకుండా చేసేందుకు సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. ఇక పహల్గాంలో నరమేథం సృష్టించిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదని, వాళ్లకు ధీటైన జవాబు ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎలా ప్రతీకారం తీర్చుకొంటారన్నది చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం మాత్రం సైనిక చర్య అంశంపై గుంభనంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి అడుగు వేయబోతుందనే విషయంలో నిపుణులు తమతమ అంచనాలను వెల్లడిస్తున్నారు. మొత్తానికి భారత్ ఎదుట నాలుగు మిలిటరీ ఆప్షన్లు ఉన్నట్లు చెబుతున్నారు. ఆ నాలుగు ఆప్షన్‌లు ఏమిటో ఇప్పుడు చూద్దాం..రఫేల్, మిరాజ్‌లను రంగంలోకి దింపడం..: ప్రస్తుతం వాయుసేనలో అత్యాధునిక ఫైటర్ జెట్లు అయిన రఫేల్, మిరాజ్ విమానాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించి పాకిస్థాన్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేయడం ఇండియన్ మిలిటరీ ముందున్న మొదటి ఆప్షన్. అదే సమయంలో బాలాకోట్‌పై దాడి అనంతర అనుభవాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని ఛేదించే సామర్థ్యాలు రఫేల్, మిరాజ్‌లకు ఉన్నాయి. అయితే ఈ ఆప్షన్‌ను ఎంచుకుంటే అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉండాలి. లైన్ ఆఫ్ కంట్రోల్‌ను దాటి..: సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని తాజాగా పాకిస్థాన్ బెదిరించింది. ఆ ప్రకారం చూస్తే ఆ దేశం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. దాంతో భారత్‌కు దూకుడుగా ఆపరేషన్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. ఇటీవల ఎల్‌వోసీ వద్ద పాకిస్థాన్ జరిపిన ఉల్లంఘనలను భారత్ కారణంగా చూపవచ్చు. ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్లు చేపట్టవచ్చు. ఇది భారత్ ముందున్న మరో ఆప్షన్‌గా చెప్పవచ్చు. కాకపోతే అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితులు భారత దళాలకు సవాల్‌గా మారుతా యి. ఆపరేషన్లకు సుదీర్ఘ సమయం పట్టడం, ఇప్పటికే పలు బలమైన పొజిషన్లలో పాకిస్థాన్ దళాలు ఉండటం ప్రతికూలంగా మారవచ్చు.భారీ టార్గెట్స్‌పై సర్జికల్ స్ట్రైక్స్..: భారీ టార్గెట్లను గుర్తించి సర్జికల్ స్ట్రైక్స్ చేయడం భారత్ ముందున్న మూడో ఆప్షన్. కాకపోతే ఇప్పుడు పాకిస్థాన్ అప్రమత్తంగా ఉండటంతో సర్జికల్ స్ట్రైక్స్ అంత సులువు కాకపోవచ్చు. సక్సెస్‌ఫుల్‌గా సర్జికల్ స్ట్రైక్స్ చేయాలంటే రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్, శక్తిమంతమైన దళాలు, కచ్చితమైన ప్లానింగ్ అవసరం.శతఘ్నులు, స్నైపర్లతో కాల్పులు..: ఇక లక్ష్యాలపై గురిపెట్టి భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో కాల్పులు జరపడం భారత్ ముందున్న నాలుగో ఆప్షన్‌గా చెప్పవచ్చు. వీటితోపాటు భారీ మోర్టార్లను కూడా వాడవచ్చు. దాంతో ఉద్రిక్తతలకు అవకాశం తక్కువగా ఉంటుంది. నియంత్రణ రేఖ సమీపంలోని శత్రుస్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్‌పోస్టులను తుడిచిపెట్టవచ్చు. కాకపోతే ఈ దాడులతో ఫలితం పెద్దగా ఉండదు. భారీ దాడులతోనే భారీ ఫలితం దక్కుతుంది.



# ధాన్యం కొనుగోళ్లలో.. తిరకాసులు

## రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు

ఖమ్మం,ఏప్రిల్25: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తరుగు విషయంలో కొందరు మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారుతుంది. రైతుల నుంచి ధాన్యం సేకరణ సమయంలో ఎలాంటి తరుగు తీయొద్దని మంత్రులు, కలెక్టర్లసహా అధికారులు స్పష్టంగా చెబుతున్నా మిల్లర్లు పట్టించుకోవడం లేదు. రెండు, మూడు రోజులుగా క్వింటాకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తా మని, మిల్లు దగ్గరకు లోడ్ వచ్చినా తరుగు తీస్తేనే అన్‌లోడ్ చేసుకు నేందుకు ఒప్పుకుంటామని మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మిల్లర్లకు భయం కలగడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సీజన్ లో 1.85 లక్షల టన్నుల సన్న ధాన్యం, 73 వేల టన్నుల దొడ్డు రకం ధాన్యం కలిపి మొత్తం 2.58 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 1,317 మంది రైతుల నుంచి రూ. 24.66 కోట్ల విలువైన 10,628.760 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 8,900 టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అధికారులు చెబుతున్నారు. రైస్ మిల్లుల దగ్గర, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు లేకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని ఒకవైపు ఆఫీసర్లు చెబుతున్నా, తరుగు తీస్తేనే కాంటాలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయి న ధాన్యాన్ని తరలించేందుకు సరైన సమయంలో లారీలు అందుబా టులో ఉండడం లేదు.మరికొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు అందుబాటులో లేని కారణంగా ఇప్పటి వరకు కాంటాలు ప్రారంభం కాలేదు. కారేపల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో మాదారం, సొసైటీ- ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేశారు. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కొందరు రైతులు మూడు రోజుల కిందనే ధాన్యం తీసుకొచ్చారు. బస్తాలు లేకపోవడంతో నిర్వాహకులు కొనుగోలు ప్రారంభించలేదు. కారేపల్లి సొసైటీ- సిబ్బంది 20 రోజుల కిందనే జిల్లా సివిల్ స్లపై అధికారికి బస్తాలు కావాలని ఇండెంట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు బస్తాలు రాలేదు. గన్నీ బస్తాల కొరతతో కొనుగోలు ప్రారంభించకపోవడంతో కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇకపోతే కొనుగోలు కేంద్రాల్లో తరుగు విషయంలో మిల్లర్లు ఇబ్బంది పెడుతుండడంతో బాధిత రైతులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మిల్లర్లు కూడా తమ పరిస్థితిని సమర్థించుకుంటున్నారు. తాము క్వింటాకు 67 కిలోల బియ్యాన్ని లేవీగా ఇవ్వాల్సి ఉంటుందని, ఈ సీజన్ లో పండిన ధాన్యాన్ని మర ఆడిస్తే 60 కిలోలు మాత్రం బియ్యం వస్తున్నాయని చెబుతున్నారు. ఎక్కువ వేడి కారణంగా బియ్యం నూకగా మారడంతో తాము నష్టపోతున్నామని, ధాన్యం తరుగు తీస్తేనే తమకు గిట్టుబాటు- అవుతుందని అంటున్నారు. ఒకవైపు అకాల వర్షాలతో ఎప్పుడు వాన కురుస్తుందోనన్న భయం ఉ ండగా, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించకపోవడంతో వాటిపై పట్టాలు కప్పి అక్కడే నిల్వ ఉంచారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

## -మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ప్రతినిధి, ఏప్రిల్ 25: ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరా దని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏ కు రూ.2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలని సూచించారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సహకార సంఘం ద్వారా 35 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి-



పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎడ్ల ప్రమీల, తాళ్ళపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు అమ్మానాన్నాల తర్వాత భూమినే నమ్ముకుంటారు: ఎమ్మెల్యే గండ్ర





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 25: గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్వారి వ్యవస్థ ఉండేదని అప్పుడు సంవత్సరానికి ఓసారి జమాబంది చేసి భూముల వివరాలు పకడ్బందీగా పహణిలో నమోదు చేసేవారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. టేకుమట్ల మండలంలోని అమ్మా ఫంక్షన్ హాలులో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తల్లిదండ్రులు తరువాత భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు ప్రజలకు హక్కులు లేక ధరణిలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అందువల్ల నానా అవస్థలు పడుతూ కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోల నియమించి గ్రామ రెవెన్యూ అధికారులను తీసుకోనున్నట్లు తెలిపారు. తద్వారా భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వంగా రైతులకు అన్ని రకాలుగా అన్ని అండదండలు అందిస్తూ ఎవరైతే భూములు కొనుగోలు చేసి పట్టాలు రాక ఇబ్బందులు. పడే వారి సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ భూ భారతి చట్టంలో భూ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.పట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు.

రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మే మాసంలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి భూ సమస్యలు పరిష్కారం. కొరకు రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం జూన్ రెండో తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు ఉమ్మడి నిజామాబాద్ నుంచి 2400 వాహనాలు రెడీ

## వేముల ప్రశాంత్ రెడ్డి




నిజామాబాద్ : కేసీఆర్ పాలన పదేండ్ల సంక్షేమం అయితే.. రేవంత్ రెడ్డి పాలన 17 నెలల విధ్వంసం అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పుట్టింది తెలంగాణ ప్రజల కోసమే అని అన్నారు. 15 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పదేండ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా కేసీఆర్ నిలబెట్టారని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే తెలంగాణను విధ్వంసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా ఉ ండేదని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 11వ స్థానానికి పడిపోయిందని తెలిపారు. జీఎస్‌డీపీలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ.. 14వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. ఈ లెక్కలే రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసానికి నిదర్శనమని అన్నారు. అనేక మాయమాటలు, మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రేవంత్ రెడ్డి మాటలు విని తెలంగాణ ప్రజలు మోసపోయారు అని ఎమ్మెల్యే అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరగలేదు, రైతుబంధు లేదు, ప్రతి ఆడబిడ్డకు 2500, రూ.4వేలకు పెన్షన్ పెంపు, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి , 500 బోనస్ ఇలా ఏ ఒక్క హామీ అమలు కావడం లేదరని అన్నారు. తులం బంగారం అడిగినందుకు బాల్కొండ నియోజకవర్గంలో మా కార్యకర్తలపై లాఠీ చార్జీ చేసి 33 మందిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. భూకబ్జాలు, కాంట్రాక్టుల దగ్గర కమీషన్లు తీసుకోనిదే బిల్లులు మంజూరు చేయడం లేదని విమర్శించారు. వరంగల్ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని, కేసీఆర్‌ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వరంగల్లో బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. న భూతో న భవిష్యత్ అన్న విధంగా వరంగల్ సభ జరగబోతుందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమని లక్షలాది మంది ప్రజల మధ్యలో నుంచి డిమాండ్ చేయడానికే వరంగల్ సభ అని స్పష్టం చేశారు. వరంగల్ సభకు

# మోకాళ్లపై కూర్చొని నిరవదిక సమ్మె



కరీంనగర్ ఏప్రిల్ 25శాతవాహన విశ్వవిద్యాలయం లోనికాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అసిస్టెంట్‌ప్రొఫెసర్ల నాలుగవ రోజు సమ్మె శిబిరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు అందరూ మోకాళ్లపై కూర్చుని తమ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విశ్వవిద్యాలయలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అందరిని వన్ టైం సెటిల్మెంట్గా, గతంలో జె ఎల్,డి ఎల్ పాలిటెక్నిక్ అధ్యాపకులను ఎలాగైతే రెగ్యుల రైజ్ చేశారో అలాగే 12విశ్వవిద్యాలయంలోపనిచేస్తున్న 1272 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మరియు 864 పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని, ఇక్కడ పనిచేస్తున్న వారందరూ కూడా కొన్ని దశాబ్దాలుగా యూనివర్సిటీ విద్య వ్యవస్థను తమ బోధన తో కాపాడుకుంటూ వచ్చిన వాళ్ళని వారి సేవలను గుర్తించి ఇందరి కుటుంబాలలో ఆశాజ్యోతి నింపాలని వారు కోరారు.

# కుప్పకూలిన పోలీస్ విమానం.. ఐదుగురు మృతి



బ్యాంకాక్ : థాయ్‌లాండ్‌లోని ప్రముఖ బీచ్ నగరంలో పోలీసుల విమానం కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఐదుగురు మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. పారాచ్యూట్ శిక్షణనిచ్చేందుకు విమానం టెస్ట్ ఫ్లైట్ నిర్వహిస్తుండగా ఉదయం 8.00 గంటల సమయంలో కూలిపోయిందని రాయల్ థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ క్రైథాంగ్ వెల్లడించారు. హువాహిన్ విమానాశ్రయ సమీపంలో విమానం కూలిపోయినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ఉ న్నారని, ఘటనా స్థలంలో ఐదుగురు మరణించారని థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ ప్రకటించారు . మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రమాదానికి గల కారణం తెలియరాలేదని అన్నారు. విమానం బ్లాక్ బాక్స్ సమాచారం సహా మిగిలిన ఆధారాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. వికింగ్ డిహెచ్‌సి -6 ట్విన్ ఒటర్ విమానం సముద్రంలో కూలిపోయిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సముద్రం ఒడ్డు నుండి సుమారు 100 మీ దూరంలో విమానం కూలిపోగా, రెండు ముక్కలుగా విరిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

# పెహేల్గం ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జు ధరించి నిరసన



మెట్ పల్లి ఏప్రిల్ 25: జమ్మూ, కాశ్మీర్లోని పెహల్గామ్ లో ఇటీవల జరిగిన అమానవీయ సంఘటనకు నిరసనగా శుక్రవారం మెట్ పల్లిలోని మదీనా మజీద్ వద్ద బర్కత్పురా యూత్ ఆధ్వర్యంలో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ మేరకు ముస్లిం మత పెద్ద ముఫ్తి అబుబాకర్ మాట్లాడుతూ, జమ్మూ, కాశ్మీర్ లో జరిగిన ఘటన మమ్మల్ని ఎంతగానో బాధించిందని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం ముస్లింలను తూలనాడుతూ, అవమాన పరుస్తున్నారని ఇది తమనెంతో మానసిక క్షోభ కు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్లాంలో ఒక మనిషిని అకారణంగా చంపితే సమస్త మానవాళిని చంపినట్టు అని, ఏదైనా హాని కలిగించే వస్తువు రోడ్డుకు అడ్డంగా ఉంటే దాన్ని తొలగించాలని ఇస్లాం చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్కత్పుర యూత్ అధ్యక్షుడు కాజా అజీమ్, బర్కత్పుర సీనియర్లు మహ్మద్ రైస్, యూత్ ఉ పాధ్యక్షులు మహ్మద్ సమీర్, మమ్మద్ వాసే, సిరాజ్, సలీం, రాశాద్, ఖాదీర్, జానీ, సమీర్, బాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక



మెట్ పల్లిఏప్రిల్ 25: కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు, జువ్వాడి కృష్ణారావు గారల ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుజెట్టి లింగం అన్నారు. అలాగే రేషన్ కార్డులో కొత్త పేర్ల నమోదు కొరకు అప్లై చేసుకున్న వారికి రేషన్ కార్డులు వచ్చినందున, స్థానిక మీ సేవ కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. నూతన రేషన్ కార్డుల అప్లై కొరకు ప్రభుత్వం అవకాశము ఇచ్చినందున ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని, త్వరలోనే కొత్త పింఛను పథకం కూడా ప్రారంభమవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తుందని, ఎలాంటి అపోహలకు గురి కావద్దని సూచించారు. పథకాలు వర్తింప చేస్తామని ఆశ చూపి ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలియజేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్ర సాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, నాయకులు సుంకే ప్రసాద్, ఒకటవ, ఆరవ, ఏడవ వార్డు ల ఇంచార్జి లు పెద్దగొండ నరేష్, బుర్ర మహేందర్, దేవులపల్లి శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.